
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 209 | ది. 23-10-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# దేశ డ్రోన్ రాజధానిగా ఏపీని తీర్చిదిద్దుతాం

- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయిస్తాం.
- రాష్ట్రంలో 35 వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది మా లక్ష్యం
- నాలెడ్జ్ ఎకానమీలో డ్రోన్ సదస్సు గేమ్ ఛేంజర్.
- డేటా సరికొత్త సంపద. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లతో అనుసంధానంతో విప్లవాత్మక మార్పులు.
- నిపుణులు, పారిశ్రామిక వేత్తల సూచనలు తీసుకొని 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని ఆవిష్కరిస్తాం.
- 2047 నాటికి ఒక కుటుంబం...ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది నా అభిమతం.

## అమరావతి డ్రోన్ సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు






**అమరావతి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని.. ఇది భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీలో గేమ్ ఛేంజర్ అని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్స్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తదితరులతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...1995లో నేను ఐటీ విధానం గురించి మాట్లాడితే ఆరోజు ఆ మాటలు కొందరికి అర్థం కాలేదని.. సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఐటీ రంగాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని పెద్ద ఎత్తున ప్రమోట్ చేసినట్లు తెలిపారు. బెంగళూరులో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఐటీ కంపెనీల ఏర్పాటుకు గతంలో పరిస్థితులు అనుకూలంగా ఉండేవని.. తాను వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి హైదరాబాద్‌కు ఐటీ పరిశ్రమలు తెచ్చేందుకు కృషిచేశానన్నారు. వాటి ఫలితమే నేడు హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. పీపీపీ విధానంలో హైటెక్ సిటీని నిర్మించినట్లు తెలిపారు. ఆ సమయంలో అమెరికాలో 15 రోజులు పాటు పర్యటించి అనేక మంది ఐటీ నిపుణులతో సంప్రదించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా ఏమన్నారంటే.. నాడు నేను ఒకటే చెప్పా... టెక్నాలజీలో ఇండియా బలమైన దేశమని. బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలివెళ్లేటప్పుడు దేశ సంపదతో పాటు కోహినూర్ వజ్రాన్ని తీసుకెళ్లారు. అయితే ఇంగ్లీష్‌ను వదిలివెళ్లారు. నేడు ప్రపంచంలోనే ఇంగ్లీష్ మాట్లాడేవారు ఇండియాలోనే ఎక్కువ మంది ఉన్నారు. గణితంలోనూ ఇండియా వారు బలమైనవారు. సున్నాను కనిపెట్టింది కూడా ఇండియా వారే. బిల్ గేట్స్ ను కూడా గతంలో హైదరాబాద్ కు ఆహ్వానించి ఇక్కడి పరిస్థితులు వివరించాం. టెలీ కమ్యూనికేషన్‌లో డీ రెగ్యులేషన్ గురించి నాటి ప్రధాని వాజ్‌పేయ్ ని ఒప్పించాం. సెల్ ఫోన్ అన్నం పెడుతుందా అంటూ వెకిలిగా మాట్లాడారు. ఐటీ రంగంలో భారతీయులు బలమైనవారు. బయో టెక్నాలజీ, ఫార్మాలో భారతీయులు సమర్ధవంతులు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో తెలుగు ప్రజలు ఎప్పుడూ ముందుంటారు.

# అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా రాజకీయ ప్రక్షాళన కు యువత నడుంకట్టాలి

- ఎన్నికలలో ధన ప్రభావం పెరుగుతున్నది
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆందోళన





**గుంటూరు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఎన్నికలలో ధన ప్రభావం నానాటికీ పెరిగిపోతున్నదని....ఎమ్మెల్యే అభ్యర్థి కనీసం రూ.30 కోట్లు ఖర్చు చేయాల్సివస్తున్నదని మంచి వారు కూడా దీనికి అతీతులు కారని, అందుకే యువత రాజకీయాల్లోకి దిగి అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా రాజకీయ ప్రక్షాళన చేయాలంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. తాను పోటీ చేసిన ఎన్నికలలో రూ 10 లు కూడా ఖర్చు చేయలేదని, ప్రజల విరాళాలతో రూ 60 వేలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఎమర్జన్సీ, జై ఆంధ్ర పలు రైతాంగ ప్రజా ఉద్యమాలలో కలసి పనిచేసిన చిరకాల మిత్రుడు మాజీ రాజ్యసభ సభ్యులు డా.యలమంచలి శివాజీ నివాస గృహానికి వెళ్లి గంట సేపు పైగా ఎంతో ఉల్లాసంగా వివిధ అంశాల పై పిచ్చాపాటి మాట్లాడారు. తొలుత డా.శివాజీ స్వాగతం పలికి సత్కరించారు. ఆపై పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ పాలక వర్గ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డి మల్లిఖార్జునరావు, కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తదితరులు సత్కరించి అభినందించారు. వెంకయ్యనాయుడు మీడియా తో మాట్లాడుతూ ప్రచార ప్రసార సాధ్యాలు ప్రజా సంక్షేమమే పరమావధిగా నిష్పక్షపాతంగా స్వేచ్ఛ తో వ్యవహరించాల్సి ఉండగా క్రమేణ అసత్యాలు, అపోహలు, సంచలనకు ప్రాధాన్యతనివ్వడం బాధాకరమన్నారు. దీనికి తోడు తాజాగా రాజకీయ నాయకులు, స్వార్థపరులు ఈ రంగం లోకి ప్రవేశించి తమ ఎజెండా కు ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రజలకు ఎంతో చేరువవుతున్నదని అన్నారు. సిద్ధాంత రాజకీయాల్లో కొనసాగినం వారు ఎన్నటికీ మంచి వారుగా కీర్తించబడతారనటానికి డా.శివాజీ ఉదాహరణ అని నాయుడు అన్నారు.

# ప్రెస్‌క్లబ్ పై 2 కోట్లకు పైగా ఉన్న బకాయిలను తక్షణమే వసూళ్లు చేయాలి




## ప్రెస్ క్లబ్ సాధన జేపీసీ నేతల డిమాండ్

- ఆ నగదును ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, విజయవాడలోని జర్నలిస్ట్ సంక్షేమానికి వినియోగించాలి..
- అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు ఇరిగేషన్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రెస్ క్లబ్ ను స్వాధీన పరుచుకుని అధికారులు, జర్నలిస్టులతో కలిపి కమిటీ వెయ్యాలి
- కూటమి ప్రభుత్వం విజయవాడ ప్రెస్ క్లబ్ పై దృష్టి సారించాలి.



**విజయవాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** విజయవాడ ప్రెస్ క్లబ్ అంశాలు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ విజయవాడలో 2000 మంది పైబడి అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్న కేవలము 120 మందికి మాత్రమే విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వాలు ఇచ్చి మిగతా జర్నలిస్టులు అందరికీసభ్యత్వాలు. అందజేయకపోవటానికి గత సంవత్సరముగా జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్న విషయము విధిదమే. ఇది ఇలా ఉండగా గత కొంతకాలంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రెస్ క్లబ్ యాజమాన్య వైఖరిని తప్పుపడుతూ కోట్లాది రూపాయలు పెనాల్టీ వేయటం పట్ల జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయమని ఇరిగేషన్ శాఖ వారు నోటీసులు ఇవ్వటమే కాక కోటి 80 లక్షలు బకాయిలు చెల్లించమని నోటీసు ఇవ్వడం పట్ల జేఏసీ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఆ డబ్బును తక్షణమే ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ యాజమాన్యంతో కానీ, ఇది అందరి ప్రెస్ క్లబ్ కాదు ఏపీడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అంటున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) నుంచి వసూలు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఏపీయూడబ్ల్యూజే కబంధహస్తాల నుంచి ప్రెస్ క్లబ్ ను కాపాడి రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన విజయవాడ జర్నలిస్టులకు సభ్యత్వాలు కల్పించి ఎన్నికలు నిర్వహించవలసినదిగా జేఏసీ డిమాండ్ చేసింది. 1971లో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి హయాంలో విజయవాడ ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ కు శంకుస్థాపన చేశారని ఆ సమయంలో గానీ, 1995లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం చేశారని ఆ సమయంలో కూడా ఎక్కడ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) శిలాఫలకాలపై ప్రస్తావ నలేదని జర్నలిస్టుల సంఘ నాయకులు అందరూ ముక్తకంఠంతో అన్నారు. ప్రెస్ క్లబ్ ను జర్నలిస్టుల కుటుంబ కార్యక్రమాలకు కానీ, జర్నలిస్టుల సంఘాల సమావేశా లకు కానీ, ఇవ్వకుండా పూర్తిగా వ్యాపార దృక్పథంతో పాలకవర్గం నిర్వహించటం పట్ల జేఏసీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్ 11న నాటి సబ్ కలెక్టర్ విజయవాడ వారు నివేదిక ఇస్తూ ఈ విషయాన్ని స్పష్టం చేశారని అన్నారు. సబ్ కలెక్టర్ నివేదికను పరిగణలోకి తీసుకొని విజయవాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్ట్ కు సభ్యత్వం కల్పించి ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చాలని జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసాద్ బాబు, టి.ఏ.పి.జె.ఏ. అధ్యక్షులు చందన మధు, ఏపీయూజే రాష్ట్ర నాయకు లు కాకుమాను వెంకట్ వేణు, ఐ.ఎఫ్.డబ్ల్యూ.యు.జె. రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ, పసుపులేటి చైతన్య కే హరికృష్ణ ప్రసాద్, తాడికొండ బాలాజీ, జాబ్ నాయకులు పి ప్రభాకర్ రావు,ఆర్ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

**వి**విధ ప్రభుత్వ శాఖలకు పన్నుల రూపేనా బకాయి పడిన రెండు కోట్లపైగా మొత్తాన్ని ప్రెస్ క్లబ్ మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే నేతల నుండి వసూలు చేయడంతో పాటు ఆ డబ్బుని విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించే విధంగా ఆ ఆ శాఖలతో పాటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని" ప్రెస్ క్లబ్ అందరిదీ విజయవాడ ప్రెస్ క్లబ్ సాధన సమితి" డిమాండ్ చేసింది. నాటి నుండి నేటి వరకు విజయవాడ ప్రెస్ క్లబ్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ శాఖలకు కోట్లాది రూపాయలు పన్నులు బకాయి పడుతూ విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి రూపాయి కూడా ఖర్చు పెట్టని విజయవాడ ప్రెస్ క్లబ్ పాలకవర్గ చర్యలను జేఏసీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం స్థానిక సీతారాంపురం జంక్షన్ లో ఏపీ ఎం పి ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన "ప్రెస్ క్లబ్ అందరిదీ జేఏసీ" సమావేశంలో వివిధ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా పవన్- చంద్రబాబు మనసులో మాట



**విజయవాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే 4 ఎపిసోడ్‌పై బిగ్ అప్‌డేట్ వెలువడింది. ఎప్పుడెప్పుడా అంటూ అటు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎదురు చూస్తోన్న ఎపిసోడ్ ఇది. చంద్రబాబు బావమరిది, టీడీపీకి చెందిన హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ హోస్ట్ చేస్తోన్న ఈ టాక్ షోలో చంద్రబాబు ఎలాంటి వ్యాఖ్యలు చేశారనే ఉత్కంఠత రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆవహించింది. అన్‌స్టాపబుల్‌లో చంద్రబాబు పాల్గొనడం ఇది రెండోసారి. గతంలో ప్రతిపక్ష నేతగా ఇందులో పార్టిసిపేట్ చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఇందులో అడుగు పెట్టారు. తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పడటం, టీడీపీతో జనసేన పొత్తు కుదరటం, రాజమండ్రిలో 53 రోజుల పాటు గడిపిన జైలు జీవితం, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, కుటుంబ సభ్యుల మధ్య గల బాంధవ్యాలు.. ఇవన్నీ తాజా ఎపిసోడ్‌లో ప్రస్తావనకు వచ్చాయి. ఈ ఎపిసోడ్ ఈ నెల 25వ తేదీన రాత్రి 8:30 గంటలకు ఆహాలో టెలికాస్ట్ అవుతుంది. రాజమండ్రి జైలులో మొదటి రాత్రి ఎలా గడిచిందంటూ బాలకృష్ణ అడిగిన ప్రశ్నకు చంద్రబాబు తీవ్ర భావోద్వేగంతో సమాధానం ఇచ్చారు. 53 రోజుల పాటు జైలులో చావు గురించి ఆలోచించలేదనీ పేర్కొన్నారు. జైలు జీవితం గురించి చెబుతున్న సమయంలో చంద్రబాబు ఆవేదనకు గురయ్యారు. ఆయన మాట తడబడటం కనిపించింది. అర్ధరాత్రి తనను అరెస్ట్ చేశారని, బస్సులో పడుకుని ఉంటే తలుపులు కొట్టారని అప్పటి ఉదంతాన్ని గుర్తు చేసుకున్నారు.

# విదేశీ నుంచి స్వదేశీ చేతుల్లోకి ధరణి

- ధరణి నిర్వహణను ఎన్.ఐ.సికి అప్పగిస్తూ ఉత్వర్వులు
- త్వరలో ధరణి సమస్యలనుంచి పూర్తిగా మిముక్తి కల్పిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఇప్పటి వరకు విదేశీ సంస్థ టెర్రాసిస్ చేతిలో ఉన్న ధరణి నిర్వహణా బాధ్యతను స్వదేశీ సంస్థ ఎన్. ఐ. సికి అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డిసెంబర్ 1 వతేదీ నుంచి తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణా బాధ్యతను జాతీయ సమాచార సంస్థ (ఎన్ఐసి ) నిర్వహిస్తుందని ఈ మేరకు ఉత్వర్వులు జారీ చేయడం జరిగిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు. త్వరలో ధరణి సమస్యల నుంచి ప్రజలకు పూర్తి విముక్తి కల్పిస్తామని వెల్లడించారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం లోని పెద్దలు ఎలాంటి ముందు చూపు లేకుండా హడావుడిగా తొందరపాటు నిర్ణయాలతో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు తెలంగాణకు చెందిన 1.56 కోట్ల ఎకరాల భూమిని టెర్రాసిస్ అనే విదేశీ కంపెనీకి తాకట్టు పెట్టారని, ఒరిస్సా రాష్ట్రంలో ఈ సంస్థ పనిచేసి విఫలమైంది.

# ఏపీఎస్డీఆర్ఎఫ్ బలోపేతం దిశగా అడుగులు : హోం మంత్రి వంగలపూడి అనిత




**అమరావతి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఏపీఎస్డీఆర్ఎఫ్ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఏపీ విపత్తు నిర్వహణ సంస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విపత్తుల సమయంలో అత్యవసర సహాయక చర్యల్లో పాల్గొనే ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సెస్ (ఏపీఎస్డీఆర్ఎఫ్) బృందాల పటిష్టతకు కృషి చేస్తామన్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బందికి ప్రతి సంవత్సరం కనీసం 5 సార్లకు తగ్గకుండా వరదలు, తుపానులు, రసాయన ప్రమాదాలు, అగ్ని ప్రమాదాల వంటి అంశాలపై అత్యాధునికి సాంకేతిక శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆమె ఎస్డీఆర్ఎఫ్ కమాండెంట్ ను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి విపత్తుల వేళల్లో వారి సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకునేందుకు దిశానిర్దేశం చేశారు. సహాయక చర్యల సమయంలో వినియోగించే కొత్త సాంకేతిక పరికరాల జాబితా అందిస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేస్తామన్నారు. విడతల వారీగా వాటిని కొనుగోలు చేసి అందుబాటులోకి తెచ్చి ప్రమాదాల సమయంలో నష్టనివారణ చర్యలు వేగంగా జరిగేలా సమిష్టిగా కృషి చేద్దామన్నారు. తద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించడమే కాకుండా, సహాయక చర్యలకు పట్టే సమయాన్ని చాలా వరకు తగ్గించడం సాధ్యమవుతుందన్నారు. ఉత్తరాంధ్రలో ఈ

## బీఆర్ఎస్వీ నియోజకవర్గ స్థాయి సమావేశం



**దుండిగల్ అక్టోబర్ 22 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, ఏమ్మెల్యే కేపీ వివేకానంద్, బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ గార్ల సూచనల మేరకు మంగళవారం బీఆర్ఎస్వీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, బీఆర్ఎస్వి మాజీ ప్రధాన కార్యదర్శి శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అనేది తెలంగాణ ప్రజల గొంతుక అని తెలంగాణ కోసమే టీఆర్ఎస్ ఆవిర్భవించిందని, ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఏకైక పార్టీ కొనియాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారంతో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, ఎంతో మంది విద్యార్థులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లుగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ ప్రెసిడెంట్ అఖిల్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ నాయక్, సందీప్, దినేష్, కిరణ్, రతన్, రాజు యాదవ్, సందీప్, మోసిన్, రోషన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** పాల్వంచ: పాల్వంచ మున్సిపాల్టీలో విధులు నిర్వర్తిస్తున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లుగా నాలుగున్నర ఏళ్ళుగా విధులు నిర్వర్తిస్తూ జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,ఏనాయకుడైనా ఎన్నికల ముందు గెలిపిస్తే జీతాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడం గెలిచాక ముఖం చాటేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు.కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనులు చేయడం మూలంగా మున్సిపాలిటీకి అవార్డులు వచ్చిన సంగతి మరువొద్దన్నారు.గతంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ విధులు నిర్వహించిన సమయంలో కార్మికులకు ఇచ్చిన గుర్తింపు కార్డులను అతను బదిలీపై వెళ్ళగానే అట్టి గుర్తింపు కార్డులను సైతం ప్రస్తుత మున్సిపల్ అధికారులు తీసుకొని కార్మికులకు ఇవ్వకుండా వారి వద్ద పెట్టుకున్నారని ఇది సరైంది కాదని కార్మికుల గుర్తింపు కార్డులు కార్మికులకు ఇవ్వాలన్నారు.జిల్లా అధికారులు,స్థానిక ఎంఎల్ఏ వెంటనే స్పందించి స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లకు జీతాలు ఇవ్వాలని లేనియెడం దశల వారీగా కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈదీక్షలకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు,న్యూడెమోక్రసీ నాయకులు నిమ్మల రాంబాబు,కాంగ్రెస్ నాయకులు గద్దెల రమేష్ ఎస్.కె.భాషా,కాపు సంఘం నాయకులు చిన్నంశెట్టి రంగారావులు సంఘీభావం తెలిపారు.ఈకార్యక్రమంలో కాకటీ హుస్సేన్, దద్దాల కార్తీక్,రాయల పార్వతి,వేముల రమణ,గూగులోత్ సరోజ,కాంపెల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి. సి.నేత "భేరి"

**హైదరాబాద్, అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన అనిల్ కుమార్



యాదవ్ కు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని, మునుముందు ఉన్నత పదవులు రావాలని, పేద ప్రజలకు సేవ చేయాలని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడాలని, బీసీల కోసం కృషి చేయాలని కోరుతూ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బిసి ఐక్యవేదిక సంఘాల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, యువజన నాయకులు రాజు, లవణాచారి, మరియు శేరిలింగంపల్లి అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి అనిల్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కొరకై స్థలం పరిశీలించిన చైర్మన్ జక్కుల శ్వేతా

**బెల్లంపల్లి అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా నూతనంగా ప్రార్వంభించుకున్న సమీకృత మార్కెట్ లో 108స్టాల్స్ ఏర్పాటు చేసి, వాటిని లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులకు అందచేశామని, వారికీ కేటాయించిన స్టాల్స్ లో విక్రయాలు చేపడుతున్నారు.కూరగాయలు రోడ్లపై విక్రయలు చేపడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.అలాగే బెల్లంపల్లి పట్టణంలో నూతన బస్టాండ్ నుంచి మార్కెట్ కాంటాచౌరస్తా వరకు షాపుల ముందు, డ్రైన్,రోడ్లపై విక్రయాలు చేపట్టడంతో ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యల నివారణ, పట్టణ అభివృద్ధి కొరకు మున్సిపల్ ఆధ్వర్యంలో నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమీపంలోని బంకర్ కాలి స్థలంలో అందరికి స్థలాలు కేటాయించడం కొరకు స్థల పరిశీలించి వ్యాపారస్థులకు పలు సూచనలు చేశామని తెలిపారు.

## శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు!!

- వర్క్ ప్రెజర్ నుంచి "స్పోర్ట్స్"తో రిలీఫ్
- సెల్ఫ్ కాన్ఫిడెన్స్, గుడ్ ప్రాక్టీస్ సక్సెస్, విన్నింగ్ స్టెప్స్
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్






**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** నేటి బిజీ జీవితంలో శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు తప్పనిసరి అని తెలిపారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయి కబడ్డి, బాల్ బ్యాట్మెంటన్ వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించారు జీఎం. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ..... వర్క్ ప్రెజర్ నుంచి "స్పోర్ట్స్"తో రిలీఫ్ లభిస్తుంది అని తెలిపారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, గుడ్ ప్రాక్టీస్ సక్సెస్ , విన్నింగ్ స్టెప్స్ అని తెలిపారు. ఫైనల్ పోటీలలో గెలిచిన వారిని కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఆటల పోటీల ప్రారంభ వేడుకలలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు, సింగరేణి అధికారులు రామ్ మోహన్, కిరణ్ బాబు, వీరా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటికైనా దివ్యాంగురాలికి న్యాయం చేస్తారా ?

- ఓ దివ్యాంగురాలు కన్నీటి గాథ కనికరించండి సారు..
- 3 చక్రాల బండితో మూడేళ్లు తిరిగినా దొరకని న్యాయం
- నాకు న్యాయం చేయండి అంటూ రోదిస్తున్న దివ్యాంగురాలు
- న్యాయం చేసేది ఎవరు...? ఆదుకునే అధికారి లేరా...!





**భద్రాద్రికొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22( వార్తా ప్రభ ప్రతినిధి ):** కలెక్టరేట్, మూడు చక్రాల బండితో మూడేళ్లుగా దాదాపుగా పది నుండి 15 కిలోమీటర్లు ప్రయాణిస్తూ తిరుగుతున్న కనుకరించని అధికారులు. అది ఆమే స్థలమేఅని పంచాయతీ సెక్రటరీ దగ్గర నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి పోలీస్ డిపార్ట్మెంట్ కి తెలుసు కానీ ఎవరు ఆమెకు న్యాయం చేయలేకపోతున్నారు మరి ఎందుకు ? వికలాంగురాలుగా పుట్టడమేనా ఆమె చేసిన తప్పు అదే కనుక నిజమైతే అది దేవుని తప్పిదమే. ఎన్నో సంవత్సరాలుగా ఒక వికలాంగురాలు కలెక్టర్ కార్యాలయం ఎమ్మార్వో ఆఫీస్ పోలీస్ స్టేషన్ ఫారెస్ట్ ఆఫీస్ కి తిరిగి తిరిగి అలసిపోయింది.ఇప్పుడైనా మా కాంగ్రెస్ గవర్నమెంట్ లో న్యాయం జరుగుతుందని ఆశతో ఆ వికలాంగురాలు పడుతున్న బాధ ఎవరికి కనిపించడం లేదు. ఉన్నవానికే విలువలిస్తున్న ఈ సమాజంలో ఓ వికలాంగురాలు సొంత స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా ఇల్లే కట్టుకుంటున్న పంచాయతీ సిబ్బంది గాని ఉన్నతాధికారులు గాని ఎవరు స్పందించకపోవడం ఏంటో అర్థం కాని పరిస్థితి.పూర్తి వివరాల్లోకి వెళితే జాటోత్ సామ్కు భర్త శ్రీను, వయస్సు 40, వృత్తి: గృహిణి దివ్యాంగురాలు కులము: ఎస్ టి–లంబాడి, ఊరు హర్య తండ గ్రామం, లక్ష్మీదేవిపల్లి మండలం, భద్రాది కొత్తగూడెం జిల్లా.భర్త వదిలివేసిన ఒంటరి మహిళగా జీవిస్తున్నా నాకు ఒక కుమారుడు సంతానము. నేను లోగడ తేది 03 జూన్ 2003 న హర్య తండ వాస్తవ్యులు బానోత్ రాజమ్మ బానోత్ సోమ్లు వద్ద లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ళ రెవిన్యూ పరిధిలోని హర్యతండ గ్రామంలో గల సర్వే నెంబర్ 123/ష, నందు మింజుమలె విస్తీర్ణం 8 కుంటలు భూమిని నేను కొనుగోలు చేసినాను.అట్టి భూమి నుండి నేను నా కుటుంబ అవసరాల నిమిత్తము 6 కుంటలు భూమిని అమ్మినాను. మిగిలిన 2 కుంటలు భూమిని నేను నా ఇల్లు నిర్మించుకోవడానికి ఉంచుకున్నాను. ఆ ఇంటి స్థలంలో ఇంటికి రేకులు వేసుకొంటున్న తరుణంలో,అదే గ్రామానికి చెందిన అజ్మీర కిషన్ తండ్రి .సామ్య అను వ్యక్తి యొక్క కొడుకులు అయిన అజ్మీర రాజా, అజ్మీర రవి అనే వారు ఆ స్థలం మాది అని నకిలీ దస్తావేజులు సృష్టించి, నాపై దాడి చేసి, నన్ను చంపుతామని బెదిరించారు. నేను లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినాను. పోలీస్ వారు మా వివాదాన్ని గ్రామ పెద్ద మనుషుల మధ్య తెల్చుకొమ్మని తెలిపారు గ్రామ పెద్దల సమక్షములో గ్రామపంచాయితీ వారు ఆ స్థలం 2 కుంటలు నాదే నని తీర్మానం చేసిఇచ్చారు . నేను మళ్ళీ నా స్థలంలో నేను ఇల్లు నిర్మించుకునే క్రమంలో పైన తెలిపిన వారు మళ్ళీ వచ్చి నాపై నా ఇల్లు కట్టదానికి వచ్చిన కూలీ వారిపై సైతం దాడి చేస్తున్నారు.మా కొడుకు వంశీ ని కూడా కొట్టినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నేను ఎప్పుడు ఇంటి నిర్మాణం చేపట్టిననూ వారు అడ్డుపడుతూ, నన్ను నా ఇల్లు కట్టే కూలీలను కూడా కొడుతూ దాడికి వస్తున్నారు. ఈ విషయమై నేను పలు మార్లు పోలీస్ వారికి ఫిర్యాదు చేసిననూ పైన తెలిపిన వారిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా, నేను పాల్వంచలో నివాసం ఉండటం వలన నాకు తెలియకుండా పైనతెలిపిన వారు నా ఇంటి స్థలాన్ని (2 కుంటలు) పొలం గా మార్చుకుని వ్యవసాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు తెలిసిన తర్వాత నేను వారిని అడ్డుకున్నాను. ఈ విషయమై నేను గత 3 సంవత్సరాల నుండి నేను పోలీస్ స్టేషన్ చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగుతూనే ఉన్నాను. మా గ్రామ పెద్దలు సర్పంచ్ కూడా ఆ భూమి నాదేనని, తీర్మానం చేసి చెప్పినా కూడా వీరు వదలకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నాయొక్క భూమి కొనుగోలు దస్తావేజును ఒక కాపీని తీసుకొని రావలసిందిగ లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు నాకు తెలిపినారు. నేను అట్టి కొనుగోలు పత్రమును తీసుకొని పోలీస్ వారిని కలిసినప్పటికీ పోలీస్ వారు పట్టించుకోవడం లేదు.విషయమై 06 ఫిబ్రవరి 2023 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ నందు కూడా ఫిర్యాదు చేసినాను. వారు తగిన విచారణ చేయవలసిందిగా పోలీస్ వారిని ఆదేశించినారు.అయిననూ పోలీస్ వారు స్పందించడం లేదు.నాయందు దయ ఉంచి, దివ్యాంగురాలునైన నా భూమిని అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న పైన తెలిపిన హర్యా తండ వాస్తవ్యులు అజ్మీర కిషన్ తండ్రి సామ్య అను వ్యక్తి యొక్క కుమారులైన అజ్మీర రాజా,అజ్మీర రవి అనే వారు నా స్థలాన్ని తమదేనని నకిలీ దస్తావేజులు సృష్టించి నా స్థలంలో నన్ను ఇల్లు నిర్మించుకొనివ్వకుండా అడ్డుపడుతూ నన్ను మా ఇంటినిర్మాణం చేయడానికి వచ్చిన కూలాలను దాడి చేసి, నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు, వారి వలననాకు ప్రాణ హాని ఉన్నది. కావున నా యందు దయ వుంచి తగిన విచారణ జరిపి నాకు తగిన న్యాయంచేయవలసిందిగా కోరుతున్న మహిళా దివ్యాంగురాల. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ మహిళా దివ్యాంగురాలికి న్యాయం చేస్తారని ఆశతో..

## తొర్రూర్ పట్టణానికి పట్టపగలే అక్రమ ఇసుక రవాణా

- ఆకేరు వాగును అడ్డగా చేసుకొని అక్రమ ఇసుక దందా చేస్తున్న అక్రమదారులు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా, ఇసుక సూరులకు అధికారులే సమాచారం చేరవేసి ట్రాక్టర్లను తప్పిస్తున్నారని ఆరోపణలు
- ఇసుక రవాణా పై అధికారుల తీరు మారేది ఎప్పుడు అక్రమ ఇసుక రవాణా ఆగేది ఎన్నడు అంటున్న స్థానిక ప్రజలు
- ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానిక ప్రజలు





**తొర్రూర్ అక్టోబర్ 22 (వార్తా ప్రభ)** స్థానిక పట్టణ కేంద్రంలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే ఇసుకను ఇసుక సూరులు తరలిస్తున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎవరైనా అధికారులకు సమాచారం అందించిన వెంటనే అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు అధికారులే ఫోన్ చేసి, ట్రాక్టర్లను తప్పించుకోమని చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఒక వైపు చెబుతున్న అధికారుల తీరు మాత్రం" కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై రెవిన్యూ అధికారులని వివరణ అడిగితే ఎలాంటి అనుమతులు లేవని చెప్పుకు రావడం విడ్డూరంగా ఉంది. అక్రమ ఇసుక రవాణా చేసే టాక్టర్లకు నెంబర్ ప్లేట్లు కూడా లేకుండా పగలు రేయి తేడా లేకుండా, మడిపల్లి, కంటాయపాలెం, నెల్లికుదురు మండలం, బ్రాహ్మణ కొత్తపల్లి, నరసింహుల పేట మండలం కొమ్ములవాచ గ్రామాల గూడా దాదాపు 20 ట్రాక్టర్లకు పైబడి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆకేరు వాగులో నీరు ఉన్నప్పటికీ నీటి నుండే ఇసుకను తోడి వేస్తున్నారు. ఇలాంటి అక్రమ దందాలకు అధికారుల అండదండలే పుష్కలంగా ఉన్నాయంటూ, గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా ఈ విధంగానే కొనసాగిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల కుటుంబాలు రోడ్డున పడే రోజు దగ్గర్లోనే ఉన్నాయని , ఆకేరు వాగు పక్కన ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూర్ రెవిన్యూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, అక్రమ ఇసుక రవాణాకు, కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానికులు భావిస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?

## పజలు సురక్షిత, ఆనంద దీపావళి జరుపుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం,అక్టోబర్ 22:(వార్తా ప్రభ)** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 31న జరుపుకునే దీపావళీ పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్ఆర్, బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.

# హైదరాబాద్

## సానుకూలతతో ప్రతికూల అంశాలను అధిగమించవచ్చు!!

- కంపెనీ డెవలప్మెంట్, ఎంప్లాయిస్ సెక్యూరిటీ,
- సేఫ్టీ సమావేశాలతో ముందుకు
- కంపెనీలో "కోడ్ ఆఫ్ డిసిప్లిన్", "ఇండస్టియల్ రిలేషన్స్" తప్పనిసరి
- సింగరేణి ఆర్జీవన్ జి.ఎం. డి.లలిత్ కుమార్
- ఆర్జీవన్ పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** సానుకూలతతో ప్రతికూల అంశాలను అధిగమించవచ్చు అని తెలిపారు సింగరేణి ఆర్జీవన్ జి.ఎం. డి.లలిత్ కుమార్. ఈ మేరకు సోమవారం జిఎం కార్యాలయంలో ఆర్జీవన్ పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు అధ్యక్షతన కూడా కోడ్ ఆఫ్ డిసిప్లిన్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ అంశాలపై గుర్తింపు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కంపెనీ డెవలప్మెంట్, ఎంప్లాయిస్ సెక్యూరిటీ, సేఫ్టీ సమావేశాలతో ముందుకు సాగుతుంది అని అన్నారు. కంపెనీలో "కోడ్ ఆఫ్ డిసిప్లిన్", "ఇండస్ట్రియల్ రిలేషన్స్" తప్పనిసరి అని తెలిపారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్సనల్ మేనేజర్ క్లుప్తంగా అధికారులకు, గుర్తింపు సంఘం నాయకులకు వివరించారు.

## రామగుండం ఐఎంఏ అధ్యక్షులకు సన్మానం!!

- పిల్లల డాక్టరుగా "క్యాస" సేవలు ప్రశంసనీయం
- టిపిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గల ఇండోర్ జిమ్ సభ్యులు రామగుండం ఐఎంఏ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిపిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ... గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పిల్లల డాక్టరుగా క్యాస శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తిస్తూ రామగుండం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపిక చేయడం శుభ పరిణామం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టు మల్లిక్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్,

### -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

**జవహర్ నగర్, అక్టోబర్,22:( వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్





కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ బి జె ఆర్ నగర్ కాలనీలో 10 లక్షల మున్సిపల్ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లపు రవి,బస్తీ నాయకులు. మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు నాయకులకు శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసిన కార్పొరేటర్ పల్లపు రవి,

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,అక్టోబర్,22:( వార్తా ప్రభ)** కామారెడ్డి మండలం గార్గుల్ గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు తనీష్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేష న్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రమేష్ కుమారుడు తనీష్ కి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/–రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది.

# సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్ ను అభివృద్ధి చేయాలి

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎమ్.ఎస్.ఎమ్.ఈ జిల్లా అధికారులతో సమావేశం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరు
- ఎన్టీఆర్ జిల్లా జాబ్ క్యాలెండర్ 2024-25 రిలీజ్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ద్వారా ప్రజలకు అందించే స్కీమ్స్ పట్ల అవగాహన పెంచాలి. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదంతో సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్ ను అభివృద్ధి చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ఎన్టీఆర్ జిల్లా అధికారులతో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కూడా పాల్గొన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి జాబ్ క్యాలెండర్ ను ఎంపి కేశినేని శివనాథ్ విడుదల చేశారు. అనంతరం అధికారులతో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లోని జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అమలు జరుగుతున్న ఎమ్.ఎస్.ఎమ్.ఈ పథకాలపై, ముఖ్యంగా కేంద్ర పథకాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ఎంఎస్ఎంఈ స్కీమ్స్ పై అవగాహన పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అవగాహన సదస్సులో ఎంఎస్ఎంఈ స్కీమ్స్ తీసుకుని ఎంటర్ ప్రెన్యూర్స్ గా రాణిస్తున్న వారి సక్సెస్ స్టోరీస్ ప్రజలకు వివరించేలా చూడాలని సూచించారు. యూనిట్ ఎలా స్థాపించుకోవాలి. యూనిట్ లో తయారు చేసిన ప్రొడక్ట్స్ ను మార్కెటింగ్ ఎలా చేసుకోవాలి. ముఖ్యంగా బ్యాంక్ రుణం ఎలా తీసుకోవాలి...తిరిగి ఎలా చెల్లించాలనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.వచ్చే నెలలో విజయవాడ నియోజకవర్గంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అధికారులకి చెప్పారు.. అలాగే అధికారులు సెంట్రల్ స్కీమ్ ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరే పథకాలను ఎంపి కేశినేని శివనాథ్ కి వివరించారు. గ్రామీణ నిరుద్యోగ యువత (18-35 సంవత్సరాలు) కి మార్కెట్ ఆధారిత నైపుణ్య అభివృద్ధి ప్రోగ్రామ్‌లలో ఎంతమంది యువతకు శిక్షణ ఇచ్చారు..శిక్షణ పొందిన వారిలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు చూపించటం జరిగిందనే వివరాలు ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాకు తన వంతు సహకారం అందిస్తానని అధికారులకి ఎంపి కేశినేని శివనాథ్ చెప్పటం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ కె.వై.ఐ.సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రీష్, ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్ , ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఎన్.ఎస్.ఐ.సి కిరణ్ , జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ ఇండిస్ట్రియల్ సెంటర్ సాంబయ్య, ఎన్టీఆర్ జిల్లా ఎల్.డి.ఎమ్. ప్రియాంక, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ విక్టర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఎ.పి.ఎస్.ఎస్.డి.సి, పి ఎ.డి.ఎస్.పి.వో .దుర్గా ప్రసాద్, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి డిపివో ఎ.మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవులు ఎవరికి శాశ్వతం కాదు అభివృద్ధి ఎంత చేసేమనేదే ముఖ్యం.

- ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ.



**ముదినేపల్లి అక్టోబర్ 22(వార్తా ప్రభ)** పదవులు ఎవరికి శాశ్వతం కాదని,అభివృద్ధి ఎంత చేశామనేదే ముఖ్యం అని ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అన్నారు.ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య జరిగింది.ముందుగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాకరవాడ గ్రామ సర్పంచ్ కాగిత రామారావు సభ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రామారావు ఘన నివాళు లర్పించారు.అనంతరం వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ,మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. అధికారులు ఏ పనిలోనైనా నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు అందరూ రావడం సంతోషం అని అన్నారు.పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈ సమావేశంలో వివరించారు.అవినీతి పాల్పడినట్లు తెలిస్తే అధికారుల కు చర్యలు తప్పవని హెచ్చరించారు.వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు, ఇటీవల వర్షం కారణంగా నీట మునిగిన పొలాలకు అందరికీ నష్టపరిహారం అందుల చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ.వై.రామకృష్ణ, ఈవోఆర్ పిడి బి.అశోక్, ఈవో ఎం ఇ రమణారావు,వైస్ ఎంపీపీ రాచురి రాధ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ పోల్ ను ఏర్పాటు చేయాలని వినతి

**గుత్తి అక్టోబర్ 22(వార్తా ప్రభ)** గుత్తి పట్టణ సుందరీకరణలో భాగంగా గత ప్రభుత్వంలో సుమారు కోటి రూపాయల నిధులతో రోడ్డు డివైడర్ల మధ్యలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని మన్రో సత్రం వద్ద గత ఆరు నెలల క్రితం విద్యుత్ పోల్ ను లారీ ఢీకొంది. అయితే ఆ రోజు నుంచి ఈరోజు వరకు విద్యుత్ పోల్ ను రోడ్డు పక్కన పడేశారు. దీంతో రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు స్పందించి నూతన విద్యుత్ పోల్ ను ఏర్పాటు చేయాలన్నారు

# అధికారుల నిర్లక్ష్యంతో బాధితులకు అందని వరద పరిహారం

- ప్రభుత్వం, ఎమ్మెల్యే వసంత స్పందించి పరిహారం అందించాలి
- కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 22 (వార్తా ప్రభ ప్రతినిధి):-** అధికారుల నిర్లక్ష్యం, అధికార పార్టీ నాయకుల ప్రమేయం వల్ల ఇంకా వరద బాధితులకు పరిహారం అందని పరిస్థితి ఏర్పడిందని కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు అన్నారు. వరద బాధితులను పరిహారం అందించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట శ్రామిక నగర్ ప్రజలు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుల పక్షాన గుంజ శ్రీనివాసు మీడియాతో మాట్లాడారు. కనీవిని ఎరుగని రీతిలో కొండలపై నుంచి వరద నీరు శ్రామికనగర్ ను ముంచెత్తిందన్నారు. వరద వల్ల గృహాల్లో విలువైన సామగ్రిని నష్టపోయినట్లు చెప్పారు. ఈ వరద ప్రవాహంలో ఇద్దరు యువకులు కొట్టుకుపోతుంటే కాపాడినట్లు మీడియాలో ప్రసారం అయిందంటే ఏ స్థాయిలో వరద ప్రవాహం వచ్చిందో అర్థం చేసుకోవాలన్నారు. అలాంటి శ్రామిక నగర్ లో ఎన్యుమరేషన్ జరిగినప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహించారని, నమోదులో తప్పులు దొర్లాయని ఆరోపించారు. దీంతో బాధితులకు పరిహారం అందక నెల రోజుల నుంచి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. దీనిపై సోమవారం విజయవాడలో సబ్ కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు వరద వల్ల గృహాల్లో సామగ్రిని నష్టపోయి పరిహారం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్పందించి నిజమైన వరద బాధితులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**వరద నష్ట పరిహారం చెల్లించాలని శ్రామికనగర్ బాధితులు ఎదుట ఆందోళన**

**బాధితులకు అండగా నిలిచిన వామపక్షాలు**





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేలమంది వరద బాధితులు సాయం కోసం రెవెన్యూ సచివాలయాలు చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని సగం మందికి ప్రభుత్వం సాయం అందించి ఇంకా సగం మందికి సాయం రాలేదని వీటిలో తిరస్కరణకు గురైన అప్లికేషన్ లబ్ధిదారులకు మరొక అవకాశం కల్పించి వరద సాయం అందేలాగా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం హెచ్చరించారు. వరద బాధితులకు సాయం అందేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదించి బాధితులకు న్యాయం చేయాలని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొత్త గేటు అంబేద్కర్ కాలనీ జగనన్న కాలనీ పెర్రి ఇసుక రేవులు ఆంజనేయ కాలనీ దుర్గా కాలనీ ఇందిరమ్మ కాలనీ తదితరులకు తక్షణమే సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తిరస్కరణకు గురైన అప్లికేషన్లు లబ్దిదారులకు మరొకసారి అవకాశం కల్పించి బాధితులకు న్యాయం చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బాధితులతో ఆందోళన నిర్వహించిన సిపియం ధర్నా కార్యక్రమానికి సిపియం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వరద బాధితులకు తక్షణ సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరద బాధితులకు అండగా నిలిచిన కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు, ఎంసీపీఐ (యూ) నాయకులు గొల్లపూడి ప్రసాద్, బసవయ్య, ఐఎఫ్టీయూ నాయకుడు కుమార్.

## సుజన చౌదరి ఔదార్యం మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 49వ డివిజన్ పరిధిలోని ప్రయిజర్ పేట లో మంగళవారం అనారోగ్యంతో మరణించిన కొండ ఇశ్రాయేలు (48) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయినటువంటి కొండా ఇశ్రాయేలు రాడ్ బెండింగ్ పనిచేస్తూ అనారోగ్యానికి గురై చిన్న వయసులోనే మరణించాడని మట్టి ఖర్చుల నిమిత్తం సాయం అందజేయాలని 49వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ ఎమ్మెల్యే సుజన చౌదరి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మంగళవారం మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్య కొండ రమణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సుజనాకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్కౌట్స్ గైడ్స్ తో సర్వతోముఖాభి వృద్ధి






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యాధరపురం బెజవాడ రాజారావు హైస్కూలు లో గత విద్యా సం. 2023-24 లో స్కౌట్స్ , గైడ్స్ శిక్షణ, క్యాంపుకు హాజరైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన సర్టిఫికెట్లను ప్రదానం చేసారు. విద్యావకాశాలలో స్కౌట్, గైడ్స్ విద్యార్థులకు 0.5 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు కరస్పాండెంట్ రాజారావు తెలియజేసారు. భారత్ స్కౌట్స్ %డ%గైడ్స్ శిక్షణలో విద్యార్థులు సమాజానికి పునరంకితమై భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రకృతి వైపరీత్యాలు, వరదల్లో స్కౌట్స్ విద్యార్థులు పాలు సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారని చెప్పారు. స్కౌట్స్ వ్యవస్థాపకులు లార్డ్ బౌడెన్ పోవెల్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ మాస్టర్ బి ఎస్ వరకుమార్, కార్యదర్శి శ్యామ్ ప్రకాష్, లక్ష్మీప్రసన్న, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను కలిసినా ఎమ్మెల్సీ జయ మంగళ.



**కైకలూరు అక్టోబర్ 22(వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా ఇంచార్జి మంత్రి నాదెళ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కలిశారు.ఏలూరు జిల్లాకు ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఆహార పౌరసరాఫరాల శాఖా నాదెండ్ల మనోహర్ కైకలూరు నియోజకవర్గం తరుపున మరియు కొల్లేరు ప్రజల తరపున స్వాగతం తెలియజేస్తూ,ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న జయమంగళ వెంకటరమణ, మంత్రి కొలుసు పార్థసారథి మరియు ఏలూరు జిల్లా కూటమి ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లేరు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి ఇంచార్జ్ మంత్రికి ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ వివరించారు.

## ప్రగాఢ విశ్వాసం




దేశభక్తి చూపుతాం
దేశశక్తి చాటుతాం
సరిహద్దు సైనికులై
భారతమ్మ వారసులై
క్షమాగుణం పంచుతాం
చెలిమి కలిమి పెంచుతాం
మహనీయుల మనసులై
మమతలున్న మనుషులై
జగతి ప్రగతి కోరుతాం
ప్రగతి బాట సాగుతాం
భారతీయ పౌరులై
బాధ్యత గల వీరులై
కలసిమెలసి బ్రతుకుతాం
కలహాలను వీడుతాం
అజాతశత్రువులై
ఆదర్శ పురుషులై
హక్కులకై కలబడుతాం
ఆపదలో నిలబడుతాం
జన హృదయ నేతలై
ఘన వహించిన దాతలై
కష్టపడి ఎదుగుతాం
వినయంతో ఒదుగుతాం
కడుపు నింపు రైతులై
కరుణార్ద్ర హృదయులై

-గద్వాల సోమన్న,
9966414580

## ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదేండ్ల ను కలిసిన జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్.



**కైకలూరు అక్టోబర్ 22 (వార్తా ప్రభ)** ఈరోజు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా మొట్టమొదటిసారి ఏలూరు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి జనసేన పార్టీ పొలిటికల్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మర్యాదగాపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఎద్దుల ధాన్యం బండి స్మార్కాన్ని అందజేసిన కైకలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) కైకలూరు నియోజకవర్గం లో జనసేన పార్టీ చేస్తున్న పార్టీ కార్యక్రమాలను వివరించడం జరిగింది. క్రియాశీలక సభ్యత్వాలు నమోదులో కూడా చేసిన కృషిని మంత్రి నాదెండ్ల మనోహర్ కు వివరించారు.మనోహర్ స్పందిస్తూ, త్వరలోనే కైకలూరులో పర్యటన చేస్తానని పార్టీ కోసం బాగా పనిచేయాలని కొల్లి బాబి కి సూచించారు.ఈ కార్యక్రమంలో కైకలూరు జనసేన వీర మహిళ తోట లక్ష్మీతులసి,పూర్ణచంద్రరావు, తోట సంజయ్,తులసి శివకుమార్,నల్లగోపుల మణికంఠ, కటికన జయప్రకాష్, గంగుల సుధీర్ (సింగ్ ,) బొంగురోతు మణికంఠ, దుర్గాప్రసాద్ ( పండు) , యశ్వంత్ , తదితరులు జనసేన నాయకులు పాల్గొన్నారు

# ఐదు రోజుల వి ఎల్ ఎస్ ఐ వర్క్‌షాప్ శిక్షణ




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఈ. సి. ఈ. విభాగంఆధ్వర్యంలో ఐదు రోజుల వర్క్షాప్ ఆన్ వి ఎల్ ఎస్ ఐ మంగళవారం ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఆధ్యక్షులు చలువాది మల్లిఖార్జునరావు మాట్లాడుతూ భారతదేశంసెమీ కండక్టర్ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునిప్రజలకు మేలు చేసే నూతన ఆవిష్కరణలు చేయాలని కోరుతు వర్క్షాప్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు.కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సాధిస్తున్న సాంకేతిక ఫలాలుసామాన్యులకు చేరువైనప్పుడే వాటికి సార్థకత లభిస్తుందని, వి.ఎల్.ఎస్.ఐ. ఫర్ టెక్టబులిటీ ద్వారా లోపాలను మరియుఉత్పత్తిని వినియోగదారులకు చేరేముందు డిజైన్ లోపాలను పరిష్కరించడానికి ఉపయోగపడే ఈ వర్క్షాప్పు నిర్వహించినందుకుఅభినందించారు. కార్యదర్శి సి.ఏ. చిట్టా అమర సుధీర్, ట్రెజరర్ కే రాఘవయ్య మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకుఎల్లప్పుడూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేసే వర్క్ షాప్లను నిర్వహించడానికి కళాశాల మేనేజ్మెంట్ ఎల్లప్పుడుముందు ఉంటుందని తెలిపారు.బిస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ, డైరెక్టర్ ఉపేంద్ర రావు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థినీవిద్యార్థులకు ఎల్.ఎస్.ఐ డిజైన్ ఫర్ టెస్టుబిలిటీ ఫిజికల్ డిజైన్లోని సాంకేతికత గురించి హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ ద్వారానిర్వహించడానికి ముందుకు వచ్చిన ఈ.సి.ఈ. విభాగాధిపతి డాక్టర్ ఎం. రంగారావుని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తిగా విచ్చేసిన డాక్టర్ షేక్ అష్రఫలీ, డి.ఎఫ్.టి సర్టిఫైడ్ ఇంజనీర్ మరియు డైరెక్టర్ బిస్ట్‌టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ వారు మాట్లాడుతూ టెస్టుబిలిటీ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించిమరియు హ్యాండ్ ఆన్ సెషన్ నిర్వహించినందుకు అభినందించారు. ఐ.సి. డిజైన్ యొక్క పనితీరు, సమగ్రత మరియు శక్తిమాధ్యల గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడే సాఫ్ట్వేర్ గురించి తెలియజేశారు.ఈ.సీ.ఈ. విభాగాధిపతి డాక్టర్ ఎం. రంగారావు మాట్లాడుతూ వర్క్షాప్ నిర్వహించేందుకు ప్రోత్సహించినకళాశాల మేనేజ్మెంట్కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. పతాంజలి శాస్త్రి, కన్వీనర్స్ డాక్టర్ డి. కృష్ణ, డాక్టర్. పిఅశోక్ కుమార్, కె.సుందర్ శ్రీనివాస్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కైకలూరు పలు గ్రామాల సచివాలయాలు గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించిన ఎంపీడీవో ఫణీంద్ర.



**కైకలూరు అక్టోబర్ 22(వార్తా ప్రభ)**ఈరోజు కైకలూరు ఎంపీడీవో ఫణీంద్ర కైకలూరు మండలంలోని పలు గ్రామ పంచాయతీలను, సచివాలయాలను తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా, ఇన్స్పెక్షన్ నిర్వహించి రిజిస్టర్లను, రికార్డులను మొత్తం పరిశీలించారు. ఆలపాడు గ్రామ సచివాలయ మును ,ఆలపాడు పంచాయతీ, భుజబలపట్నం గ్రామ సచివాలయం గ్రామపంచాయతీ రికార్డ్స్,పల్లివాడ గ్రామ సచివాలయం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.



# అసెంబ్లీ ప్రాంగణంలోకి మూడు నెలల్లో అందుబాటులోకి రానున్న కౌన్సిల్ భవనం

మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు.



**హైదరాబాద్‌ అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**అసఫ్ జాహీల నిర్మాణశైలితో ఉన్న అసెంబ్లీ పాత భవనాన్ని అదే నిర్మాణ కౌశలంతో అద్భుతంగా పునరుద్ధరిస్తున్నమని చెప్పారు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలోని హెరిటేజ్ భవనమైన పాత అసెంబ్లీ భవన పునర్నిర్మాణంపై స్పీకర్ ఛాంబర్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్ తో కలిసి భవన నిర్మాణ పురోగతిపై సమీక్షించిన ఇరువురు మంత్రులు భవనాన్ని పునర్నిర్మిస్తున్న ఆగాఖాన్ ప్రతినిధులు, ఆర్ అండ్ బీ అధికారులు మరియు అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహాచార్యులుతో సమావేశం నిర్వహించిన ఇరువురు మంత్రులు రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, ఎక్కడా చారిత్రక వైభవానికి ఇబ్బందులు లేకుండా భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఆగాఖాన్ ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. అంతేకాదు..భవనానికి కావల్సిన ఎలక్ట్రిఫికేషన్ వ్యవస్థ, ప్లంబింగ్ పనులపై టెండర్లు పిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, ఆగాఖాన్ ట్రస్ట్ కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న రూ. 2 కోట్ల రూపాయల నిధులను సమావేశం నుంచే ఉపముఖ్యమంత్రితో మాట్లాడి అప్పటికప్పుడే విడుదల చేయించారు. బిల్లుల కోసం ప్రజోపయోగమైన పనులు ఆపొద్దని అధికారులకు సూచించిన మంత్రి.. ఏదైనా బిల్లులు పెండింగ్ లో ఉంటే తనకు గానీ, సహచర మంత్రి శ్రీధర్ బాబుకు చెప్పినా వెంటనే నిధులు విడుదల అయ్యేలా చూస్తామని చెప్పారు. ఈ హెరిటేజ్ భవనం అందుబాటులోకి వస్తే.. కౌన్సిల్ హాల్ ను అసెంబ్లీ భవనంలోకి మార్చవచ్చని, పార్లమెంట్ తరహాలో వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు అసెంబ్లీ మరింత చెరువ అవుతుందని ఆయన తెలిపారు. అంతేకాదు, పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక గదులను నిర్మించాల్సిన అవసరం ఉందని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు పనులు వేగంగా సాగేందుకు ప్రత్యేకంగా ఒక ఎస్.ఈ స్థాయి అధికారిని నియమించి పనులను పర్యవేక్షించాలని ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో అలసత్వానికి తావులేకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లోక్ సభ, రాజ్యసభ లో ఉన్నట్టుగానే అసెంబ్లీ భవన ప్రాంగణంలోనే సెంట్రల్ హాల్ ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. అంతేకాదు, తన ఐటీ శాఖ ద్వారా అసెంబ్లీకి అవసరమైన నెట్ వర్కింగ్ సేవలను అందించేందుకు కావాల్సిన ప్రతిపాదనలు పంపిస్తే వెంటనే ఆమోదం తెలుపుతానని ఆయన తెలిపారు.

# సర్టిఫికెట్ల కష్టాలకు టాటా.. వాట్సప్‌లో ఇస్తుంది మెటా

- మెటా(వాట్సప్)ని ఒప్పించిన ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్
- సర్టిఫికెట్ల జారీ, బిల్లుల చెల్లింపు, ఈ గవర్నెన్స్ సేవలు అందించనున్న మెటా
- యువగళం పాదయాత్రలో సర్టిఫికెట్ల కష్టాలు తప్పిస్తానని మాట ఇచ్చిన నారా లోకేష్
- హామీ ఇచ్చిన 4 నెలల్లోనే కార్యాచరణ..మెటాతో ఏపీ సర్కారు ఎంవోయూ
- పారదర్శకమైన పౌరసేవలు మరింత సులభతరం



**న్యూ ఢిల్లీ:** క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సప్ లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే..వాట్సప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మెటా ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సప్ బిజినెస్ ద్వారా అందించేందుకు అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలు అవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని సిటిజెన్ సర్వీసెస్ ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ చేసుకున్నారు.

**యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి- మంత్రి నారా లోకేష్**

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే నేడు మెటాతో ఒప్పందం ద్వారా వాట్సప్‌లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం%- అని ఐటీ మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం- మెటా ఇండియా** మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని సంధ్యా దేవనాథన్, వైస్ ప్రెసిడెంట్, మెటా ఇండియా ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్సీఎల్ విస్తరణ, ఫాక్స్ కాన్, టీసీఎల్ వంటి గేమ్ ఛేంజర్ కంపెనీలను ఏపీకి రప్పించిన లోకేష్, మెటాతో ఒప్పందంతో తానేంటో, తన పనితీరు ఏ రేంజులో ఉంటుందో చెప్పకనే చెప్పారు. చంద్రబాబు గారు ఈ గవర్నెన్స్ ఆలోచనలను అమలు చేయడంలో లోకేష్ జెట్ స్పీడుతో పనిచేస్తున్నారు. ఢిల్లీ లోని 1 జన్పథ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, డైరెక్టర్ పబ్లిక్ పాలసీ నటాషా, ప్రభుత్వం తరపున ఐఏఎస్ అధికారులు యువరాజ్, ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ పాల్గొన్నారు.

# రూ 47 . 65 కోట్ల నికర లాభాన్ని సాధించిన ఒలెక్ట్రా

- 2024-25 ఆర్థిక సంవత్సర రెండో త్రైమాసిక ఫలితాల వెల్లడి
- 90 శాతం పెరిగిన ఈ బి ఐ టి డి ఏ
- పన్నుల చెల్లింపునకు ముందు 144 శాతం పెరిగిన లాభం
- చెల్లింపుల తరువాత 156 శాతం పెరుగుదల



**హైదరాబాద్‌, అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (%ూ+ూ%), ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసిక, అర్ధ-సంవత్సర ఏకీకృత ఆర్థిక ఫలితాలను సోమవారం ప్రకటించింది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ చెల్లింపులకు ముందు ఆదాయాలు ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ. 523.67 కోట్లు అంటే 70 శాతం పెరిగింది. త్రైమాసికంలో అధిక డెలివరీల ఫలితంగా ఈ గణనీయమైన ఆదాయ వృద్ధి నమోదు చేసింది. ఇదే సమయంలో కంపెనీ ఈ బి ఐ టి డి ఏ ఆకట్టుకునేవిధంగా రూ. 85.69 కోట్లకు చేరుకుంది, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 90 శాతం పెరుగుదలను సూచిస్తుంది. సోమవారం జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఈ ఫలితాలను ఆమోదించింది.ఈ త్రైమాసికంలో ఒలెక్ట్రా 315 ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేసింది, గత ఏడాది ఇదే సమయంలో 154వాహనాలను డెలివరీ చేసింది. అంటే 105 శాతం పెరుగుదలను సాధించింది. ఓలెక్ట్రా లాభం పన్నుల చెల్లింపులకు ముందు గత ఆర్థిక సంవత్సరం రూ. 26.57 కోట్లతో పోలిస్తే 144 శాతం పెరుగుదలతో రూ.64.83 కోట్లకు పెరిగింది. పన్నుల చెల్లింపుల తరువాత లాభం రూ. 47.65 కోట్లుగా ఓలెక్ట్రా నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 18.58 కోట్లతో పోలిస్తే, ఇది 156 శాతం పెరిగింది.



**ఒలెక్ట్రా అర్ధ సంవత్సరం పనితీరు ముఖ్యాంశాలు** కంపెనీఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరునెలల్లో ఆదాయం రూ. 837.61 కోట్లు, ఇది 60 శాతం పెరిగింది. ఈ ఆరునెలల్లో కంపెనీ ఈ బి ఐ టి డి ఏ ఆకట్టుకునే విధంగా రూ. 136.20 కోట్లకు చేరుకుంది, ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే గణనీయమైన 57 శాతం పెరుగుదలను సూచిస్తుంది. పన్నుల చెల్లింపునకు ముందు లాభం రూ. 96.68 కోట్లకు పెరిగింది, గత ఆర్థిక సంవత్సరం రూ. 51.83 కోట్లతో పోలిస్తే ఇది 87 శాతం పెరుగుదల నమోదు చేసింది. పన్నుల చెల్లింపుల తరవాత లాభం గత ఆర్థిక సంవత్సరం రూ. 36.65 కోట్లతో పోలిస్తే 96 శాతం పెరిగి రూ.71.91 కోట్లుగా ఉంది.ఈ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ ఒలెక్ట్రా సి ఎం డీ కె వీ ప్రదీప్ మాట్లాడుతూ, “ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం, తొలి ఆరు నెలలల్లో మా ఏకీకృత ఆదాయం , లాభములో వృద్ధిని సాధించటం పట్ల సంతోషిస్తున్నాము. మా ఉత్పత్తిని పెంచడం , మా సాంకేతిక సామర్థ్యాలను మెరుగుపరచడంపై మా దృష్టి కొనసాగుతుంది. మా ఆర్డర్ బుక్ బలంగా ఉంది” అని అన్నారు.

# జిల్లాలో పర్యటించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్రంగా విచారణ**
**వైద్య, నీటిసరఫరా, పంచాయతీరాజ్ అధికారుల నుంచి వివరాల సేకరణ**
**గుర్లలో క్షేత్రస్థాయి పరిస్థితులపై అధ్యయనం**

**విజయనగరం, అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణ అధికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయంలో ముందుగా జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, ఇతర జిల్లా అధికారులతో మాట్లాడి తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సహాయం తదితర అంశాలపై సమగ్రంగా సమాచారం సేకరించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో యీ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వివిధ స్థాయిల్లో గుర్ల మండలంలో అందుబాటులో వున్న వైద్యాధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకొని వారు ఏ విధులు నిర్వహిస్తున్నారనే సమాచారం జిల్లా వైద్య అధికారి డా.ఎస్.భాస్కరరావు ద్వారా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా ప్రబలడానికి ముందే ఆ మండలంలోని పరిసర గ్రామాల్లో నమోదైన డయేరియా కేసుల సమాచారం కూడా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా కేసులు బయటపడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు, ఆ శాఖ ద్వారా అందించిన వైద్యసహాయం తదితర అంశాలపై ఆరా తీశారు. గుర్లలో మొదట కేసు ఎప్పుడు బయటపడిందీ ఆ తదనంతరం ఎంత వ్యవధిలో వైద్యసహాయం అందించిందీ తదితర వివరాలు తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షల్లో డయేరియా వ్యాప్తికి కారణమైన బాక్టీరియా వున్నట్టు తేలిందని డి.ఎం.హెచ్.ఓ. తెలిపారు.గ్రామంలో తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలపై కూడా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆరా తీశారు. తాగునీరు పరీక్షల అనంతరం వచ్చిన ల్యాబ్ రిపోర్టుల ఫలితాలపై ఆరా తీశారు. ఓవర్ హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. గ్రామంలో అక్టోబరు నెల వర్షపాతం వివరాలపై తహశీల్దార్ ఆదిలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో పెద్దగా వర్షాలు కురవలేదని ఆమె వివరించారు.ఎస్.ఎస్.ఆర్.పేట తాగునీటి పథకం నుంచి సరఫరా అయిన నీరు ఏమైనా కలుషితం అయ్యే అవకాశం వుందా అనే అంశంపై గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్ ను ఆరా తీశారు. తాగునీటి పైపులైన్ల లీక్ వల్ల కూడా నీరు కలుషితం అయ్యే అవకాశం వుందని, డ్రెయిన్లలో వున్న పైపులైన్లను వెంటనే తొలగించి వాటిని మార్చాల్సి వుందన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను ఎన్ని రోజులకోసారి శుభ్రపరుస్తున్నారనే అంశంపై ప్రశ్నించారు. ఏ దశలో తాగునీరు కలుషితం అయ్యిందనే విషయంపై గ్రామీణ నీటిసరఫరా అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో బహిరంగ మలవిసర్జన జరుగుతున్నట్టు తెలిసిందని, గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని కుటుంబాలు ఎన్ని ఉన్నాయనే అంశంపై ఆరా తీశారు. గ్రామంలోని 918 కుటుంబాల్లో 180 మందికి మరుగుదొడ్లు లేవని, మరికొన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు వున్నా వాటిని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నట్టు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు వివరించారు. గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను సరైన డిజైన్‌తోనే నిర్మించారా లేదా అనే అంశంపై ఆరా తీశారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై డివిజనల్ పంచాయతీ అధికారి మోహనరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించారు.భవిష్యత్తులో గుర్ల వంటి డయేరియా ఘటనలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలను సూచించాలని డి.ఎం.హెచ్.ఓ.ను ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల్లో తగిన అవగాహన కలిగించడం, తాగునీటి వనరులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయడం, ప్రజల అలవాట్లలో మార్పు తీసుకురావడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా డయేరియా వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని పేర్కొన్నారు.చీపురుపల్లి ఆర్.డి.ఓ. సత్యవాణితో మాట్లాడి డయేరియా ప్రబలిన అంశంపై ఆమె నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, గ్రామీణ నీటిసరఫరా చీఫ్ ఇంజనీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలు పరిష్కరించాలని జిఎం కు వినతిపత్రం అందచేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**బెల్లంపల్లి రైల్వే సమస్యలు పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను మంగళవారం సికింద్రాబాద్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని రేచిని రోడ్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పొడిగింపు, సింగరేణి రామగిరి ట్రైన్ హాల్టింగ్ సౌకర్యం,మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరినట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# ప్రతి విద్యార్థుల తీరును తల్లిదండ్రులు నిత్యం గమనిస్తుండాలి

**ఎస్ కే పి వి వి హిందూ హైస్కూల్స్ విద్యా సంస్థల ఏ ఓ వీ నారాయణరావు హితవు**






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు ఏమి చేస్తున్నారనే అంశాలను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తు ఉండాలని ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు హితవు చెప్పారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఆ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దటానికి తమ కళాశాల యజమాన్యం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. అదే క్రమంలో తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు ఏ విధంగా నడుచుకుంటున్నారు, ఏమి చదువుతున్నారనే అంశాను సంబంధిత అధ్యాపకులను కలిసి గమనిస్తుండాలన్నారు. కళాశాలలో క్రీడలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, డ్రమెటిక్, డిబేటింగ్ అండ్ క్విజ్ క్లబ్ వంటి అనేక విభాగాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు పిల్లలను ప్రోత్సాహించాలన్నారు. అలాగే డిగ్రీ కోర్సులతో పాటుగా డిప్లొమో కోర్సులను తమ కళాశాల అందిస్తుందన్నారు. వాటిని అభ్యసించేందుకు పిల్లలు ప్రోత్సాహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ కళాశాలలో జరిగే కార్యక్రమాలు, క్రమశిక్షణ, విద్యార్థినుల భద్రత, హాస్టల్ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ కార్యక్రమ కన్వీనర్ కే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేట హైస్కూల్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఓ



**అనుమసముద్రంపేట అక్టోబర్ 22 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జడ్పీ హైస్కూల్ మోడల్ పాఠశాలలను మంగళవారం ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ డీఈవో కే గోపాల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని రికార్డులను మనబడి మన భవిష్యత్తు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు అలాగే సిలబస్ ఎంతవరకు అయినది అనే విషయం పై ఉపాధ్యాయుల తో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించారు అదేవిధంగా యూనిట్ 2 పరీక్షల కోసం విద్యార్థులను తయారు చేయవలసిందిగా సూచనలు చేశారు.మనబడి మన భవిష్యత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు అలాగే అపార్ త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజయవాడ,విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ లకు సహకారం అందించండి

**అమృత్ 2 పథకం పనుల కొనసాగింపునకు సహకరించండి**
**కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కట్టర్ కు ఏపీ మంత్రి నారాయణ ప్రతిపాదనలు**
**ఢిల్లీలో రెండోరోజు కొనసాగిన పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పర్యటన**



**న్యూ ఢిల్లీ,** విజయవాడ ,విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్ ల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరారు ఏపీ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ..రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్ తో నారాయణ భేటీ అయ్యారు..ఈ భేటీలో మంత్రి నారాయణతో పాటు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ కూడా పాల్గొన్నారు..2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలోనే విజయవాడ,విశాఖపట్నం లో మెట్రో రైల్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసారు...2015 వ సంవత్సరంలోనే డీపీఆర్ లు కూడా సిద్ధం అయ్యాయి..ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా జరిగాయి..అయితే ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్ట్ లను ఏమాత్రం పట్టించుకోలేదు..తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ ప్రాజెక్ట్ లపై దృష్టి సారించింది..ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి తాజా నివేదికలు సిద్ధం చేసింది రాష్ట్ర ప్రభుత్వం.ఢిల్లీలో కేంద్రమంత్రి ఖట్టర్ తో భేటీ సందర్భంగా తాజా ప్రతిపాదనలతో పూర్తి వివరాలు అందించారు మంత్రి నారాయణ...గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్ట్ లపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు..మరోవైపు విజయవాడ మెట్రో ను రాజధాని అమరావతి కి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు నారాయణ..

**అమృత్ 2 పథకం పనుల కొనసాగింపునకు సహకరించండి** మరో వైపు అమృత్ 2 పథకం అమలుపైనా ఇరువురి మధ్య కీలక చర్చ జరిగింది...అమృత్ పథకం కింద రాష్ట్రంలోని పలు మున్సిపాల్టీల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం...నాటి టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం కొనసాగించలేదు..పైగా అమృత్ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా నిధులు కూడా విడుదల చేయకపోవడంతో ప్రాజెక్ట్ మొత్తం నిలిచిపోయింది.

# చికాకో కె ఆర్ డి ఎల్ గ్లోబల్ సేవలు అభినందనీయం

**● టిడిపి సీనియర్ నాయకులు గోటేటి**



**విస్సన్నపేట,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** జనని జన్మభూమి స్వర్గం కన్న గొప్పది అన్ని నమ్మి చికాకోల్ లో ఏర్పాటు చేసిన కే ఆర్ డి ఎల్ గ్లోబల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవలు అందించటం ఆనందదాయ కమని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వైద్య సేవ అందించడమే గాక సాంకేతిక పరికరాలు అందించి విద్యార్థుల మేధోశక్తిని పెంచేందుకు వారధి వేశారన్నారు. నేడు నరసాపురం హైస్కూల్ నందు 40 వేల రూపాయలు విలువ చేసే మైక్ సెట్ ను అందించటం పాఠశాల అసెంబ్లీ సమయాలలోనూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సమయంలోను ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సంస్థ అధినేత కనక పూడి రామారావు పేదలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పం మరపురానిది మరువలేనిది మహోన్నతమైనదని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలలో ఉన్న పేద విద్యార్థినీ విద్యార్థులకు మహోజ్వల భవిష్యత్తును అందించేందుకు విదేశీ విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్నవారికి తానున్నానని భరోసా ఇచ్చి కే ఆర్ డి ఎల్ గ్లోబల్ అంటే ఒక బ్రాండ్ అని నిరూపించారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఇజ్రాయిల్ హెచ్ఎం శోభాలత శ్రీనివాస్ రెడ్డి పాపారావు పెండెం రామకృష్ణ పిడి రమేష్ ఉపాధ్యాయులు అనిల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఇసుక విధానం హర్షణీయం



**కంకిపాడు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీని అమలపరచటం హర్షణీయమని టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఇల్లు కట్టుకోలేని వారు ఆ ప్రాంతంలో ఉండేవారు ఎటువంటి రుసుము చెల్లించకుండా, సీనరేజ్ కట్టకుండా తీసుకుని ఉచితంగా ప్రభుత్వం ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా తోలుకోమనడం మంచి పరిణామం అన్నారు. ఉచిత ఇసుక వలన సొంతింటి నిర్మాణాలు కట్టుకోవడానికి ముందుకు రావడం, భవన నిర్మాణరంగం ఊపందుకోవడం నిర్మాణ కార్మికులకు పరోక్షంగా ఆధారపడిన ఇతర చేతి వృత్తులు వారికి ఆదాయం సమకూరుతుందని రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఇసుకను సొంతంగా తరలించుకోవడంలో ఇబ్బందులు తలెత్తితే ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు.

# మల్లవల్లి లో 6,532. గొర్రెలు మేకలకు నట్టల నివారణ కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఈ నెల 31 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా బాపులపాడు మండలం మల్లవల్లి లో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టినట్లు పశు గణ సహాయకులు కె రామకృష్ణ తెలిపారు. ఇప్పటి వరకు గ్రామంలో గొర్రెలకు 5,709, , 823 మేకలకు మొత్తం 6,532 జీవాలకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న 73 మంది గొర్రెలు మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకున్నారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకలు పెంపకం దారులు సహాయక సహకార సొసైటీ అధ్యక్షుడు కట్టబోయిన జమలయ్య, గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్టబోయిన నాగమణి, ఎం పి టి సి సభ్యులు సాకిరి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ విద్యావేత్త ఎం.బాలలత నేడు చల్లపల్లి రాక..



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ప్రముఖ విద్యావేత్త, సిఎస్ బి ఐఏఎస్ అకాడమీ అధినేత్రి, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.బాలలత నేడు చల్లపల్లి రానున్నారు. బుదవారం జరగనున్న స్థానిక విజయా జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇవ్వనున్నారు. ప్రతిష్టాత్మకమైన యూపిఎస్ సి ఎగ్జామ్స్ లో 2004 ,2016 లలో ఆలిండియా ర్యాంకులు సాధించి సత్తా చాటిన బాలలత హైదరాబాద్ కేంద్రంగా సిఎస్ బి ఐఏఎస్ అకాడమీ స్థాపించి ఎంతోమంది తెలుగు విద్యార్థులను ప్రతిష్టాత్మకమైన యూపిఎస్ సి ఎగ్జామ్స్ వైపు నడిపిస్తున్నారు. గత ఇరవై ఏళ్ళుగా ఎంతో మంది విద్యార్థులకు విద్యా దానం చేస్తున్న బాలలత నేడు చల్లపల్లి రానుండటంతో కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ లు విస్తృత ఏర్పాట్లు చేశారు. స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు.

# తెలుగు దేశం సీనియర్ నాయకులు వీరమాచినేని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు






**హనుమాన్ జంక్షన్, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** శ్రవంతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ , తెలుగుదేశం మండల పార్టీ మాజీ అధ్యక్షులు వీరమాచనేని సత్యప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముందుగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో సత్య ప్రసాద్ , శ్రీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎస్ఐ చర్చ్ లో ప్రార్థనలు చేశారు . అనంతరం ఆదిత్య మూగ చెవిటి పాటశాల లో విద్యార్థులకు మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు. వారి సమక్షంలో సత్య ప్రసాద్ శ్రీదేవి దంపతులు కేక్ కట్ చేశారు. ముందుగా ట్రస్ట్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. పలువురు ఫోన్ ద్వారా, వాట్సప్, ఫేస్ బుక్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో తాడి రంగారావు,రొంపల్లి అచ్యుతరావు, మేడేపూడి రామమోహనరావు, దాసరి బెనర్జీ , వీరమాచినేని బుజ్జి , దయల ప్రభాకర్ రావు, గొట్టాపు వాసుదేవరావు, ముత్యాల సువర్ణరాజు , కంపసాటి కొండలరావు, కొమ్మిరిశెట్టి కుమార్, మణిపాకం రవి, రాజులపాటి బుస్యారావు , షేక్ మీర్జవలి, షేక్ కాలీష ,ఉండవల్లి మురళి మోహన్ , రామదాసు తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై బ్యాంక్ మేనేజర్లతో సిఐ సమీక్ష సమావేశం




**మైలవరం,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** మైలవరం ఏ.సీ.పి ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.చంద్రశేఖర్ తన కార్యాలయంలో వివిధ బ్యాంక్ మేనేజర్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిటల్ పేమెంట్లు,వివిధ సైబర్ నేరాల కు సంబంధించి మైలవరం సర్కిల్ పరిధిలో బ్యాంక్ మేనేజర్లతో చర్చించా రు. బల్క్ మొత్తం బదిలీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,తదితర అంశాలపై సమావేశంలో బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది తో చర్చించారు.

# రైతుల సమస్యలను జాయింట్ కలెక్టర్ కు విన్నవించిన చంద్రగిరి ఎమ్మెల్యే



**చంద్రగిరి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** పూతల పట్టు నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు,ఇండ్లు కోల్పోయిన రైతులందరికీ పార్టీలకతీతంగా న్యాయం చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరికి విన్నవించారు. 1956 జాతీయ రహదారుల చట్టం 3 జి (4) గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం కుక్కల పల్లి నుంచి మల్లవరం వరకు 140 జాతీయ రహదారిలో చెక్ డ్యాంలు, కాలువల నిర్మాణం కోసం అవసరమగు భూసేకరణ విషయమై రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పలుదఫాలు కోరిన మేరకు చిత్తరీరు జెసి మంగళవారం చంద్రగిరి తాశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు సంబంధించి భూ వివరాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భూములు కోల్పోయిన రైతులకు సరియైన న్యాయం జరగకపోవడంతో పలువురు పరిహారాన్ని తీసుకోకుండా కోర్టును ఆశ్రయించారని చెప్పారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనపాకం వద్ద ఫ్లై ఓవర్ సమీపంలో 80 మంది రైతులకు మూడు సెంట్ల ఇంటి స్థలాలను మంజూరు చేయవలసి ఉన్న వారికి న్యాయం జరగలేదని తెలిపారు. రైతుల సమస్యలను ఉదారంగ పరిశీలించి తగిన న్యాయం చేయాలని,రంగంపేట సమీపంలోని ఫ్లై ఓవర్ ను అదేవిధంగా పనపాకం సమీపంలోని ఫ్లైఓవర్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులో తేవలసిందిగా ఎమ్మెల్యే నాని కోరారు. జాతీయ రహదారికి ఇరువైపులా రైతులకు ఎక్కువ భూములు లేకపోవడంతో వారికి పాత రిజిస్ట్రేషన్ ధరలను అనుసరించి కాక ప్రస్తుత ధరలను అనుసరించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే నాని జెసికి తెలిపారు. చిన్న సన్నకారు రైతులు జాతీయ రహదారి విస్తరణ పనుల వలన భూములు ఇండ్లు కోల్పోయారని వారికి సక్రమంగా న్యాయం చేయాల్సిన అవసరం ఉందని సమస్యను జెసి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి తాశీల్దారు రాం సుబ్బయ్య, జాతీయ రహదారి అధికారులు,భూములు కోల్పోయిన రైతులు, పార్టీల నాయకులు ఈశ్వర్ రెడ్డి ,సుబ్రహ్మణ్యం నాయుడు , నాయకులు గౌస్ బాషా, రమేష్ రెడ్డి,సకూరు ధనంజయ రెడ్డి సుధా, కడియాల రవితేజ యాదవ్, మండలం లోకేష్, చెరుకూరి లీలా కృష్ణ పాల్గొన్నారు.

# శ్రీసిటీలోని ఆక్సిలెంట్ ఫార్మా పరిశ్రమకు ప్రతిష్టాత్మక 'హెల్త్ కెనడా' సర్టిఫికెట్



**శ్రీసిటీ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** శ్రీసిటీలోని ఆక్సిలెంట్ ఫార్మా సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు ప్రతిష్టాత్మక 'హెల్త్ కెనడా కరెంట్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్' ( సిజిఎంపి) సర్టిఫికెట్ దక్కింది. కంపెనీ నాన్-స్టెరైల్ సదుపాయం కోసం ఈ గుర్తింపు అందుకుంది. సర్టిఫికెట్ అందించే సంస్థ ఈ ఏడాది సెప్టెంబర్ 16-20 తేదీల మధ్య పరిశ్రమను సందర్శించి నాణ్యత తనిఖీలు నిర్వహించింది. ఈ సర్టిఫికెట్ పొందడం తమకెంతో సంతోషంగా ఉందంటూ ఆక్సిలెంట్ ఫార్మా కంపెనీ ఛైర్మన్ జితేష్ దేవేంద్ర పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు తమ సంస్థకు మరింత విలువను జోడిస్తుందన్నారు. తమ కంపెనీ నాన్-స్టెరైల్ సదుపాయంలోని ఓరల్ సాలిడ్, ఓరల్ లిక్విడ్, సెమి సాలిడ్ ఉత్పత్తులకు సంబంధించి ఈ తనిఖీలు జరిగాయని చెప్పారు. గతంలో తమ ఇతర ఉత్పత్తులకు సంబంధించి తనిఖీలు చేపట్టి సర్టిఫికెట్ అందజేసినట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది తమ స్టెరైల్ సదుపాయంకు సంబంధించి కూడా విజయవంతంగా తనిఖీలు పూర్తి అవుతాయని చెప్పారు. ఇది తమ కంపెనీ నాణ్యత, నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. హెల్త్ కెనడా సిజిఎంపి అనేది ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ, ఆహార ఉత్పత్తులకు సంబంధించి భద్రత, నాణ్యత నిర్ధారించే మార్గదర్శకాలను రూపొందించే సంస్థ. ఈ మేరకు నిర్దేశిత సదుపాయంలో పరికరాల రూపకల్పన నుండి ఉత్పత్తుల పరీక్ష, నిల్వ, పంపిణీ వరకు తయారీదారులు నిబంధనలను అనుసరించాలి.

# పరిశోధనలపై ముగిసిన రెండు రోజుల శిక్షణ శిబిరం



**తిరుపతి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఎస్వీ వైద్య కళాశాల బహుళ విభాగాల కేంద్రం వారి ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణ శిబిరం మంగళవారంతో రెండవ రోజు ముగిసిన ది. రెండు రోజులుగా జరిగిన కార్యశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రీసెర్చ్ స్కాలర్స్, వివిధ యూనివర్సిటీ వైద్య మరియు సైన్స్ విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యశాలలో జీవక్రియ రుగ్మతలలో జన్యువులు, ప్రోటీన్ల వ్యక్తీకరణ, మరియు బయోమెడికల్ పరిశోధనలో ఇటీవలి పురోగతి ఉపయోగముల గురించి ఆర్టి.పి.సి.ఆర్, ఎలిసా అనలైజర్ అనే మిషనరీ మీద వారికి ప్రయోగాలు నేర్పించడం, తెలియజేయడం జరిగినది. ఇందులోనే భాగంగా డా. జె.హెలీనా రాజకుమారి, డా. టి .శివకళ పాల్గొన్న పరిశోధనా విద్యార్థులకు వివిధ అంశాల మీద చర్చ సమావేశం, మరియు ప్రయోగాలు వారి ద్వారా చేయించి వారికి చెప్పడం జరిగినది. ఇలాంటి వర్క్ షాప్స్, ఇంకా కొన్ని ప్రయోగాలు, నేర్పించినట్లయితే, ప్రజలకు రోగులకు, వ్యాపించే వ్యాధులపై మెరుగైన పరిశోధనలు జరిపి మెరుగైన వైద్యం అందించడానికి ఇలాంటి పరిశోధనలు పీజీ విద్యార్థులకు ఎంతైనా అవసరమని పరిశోధన విద్యార్థులు ఈ సందర్భంగా తెలిపారు. మెరుగైన పరిశోధనలు వలన వ్యాధి నిర్ధారణ చేయడానికి , రోగి కోలుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అని అన్నారు. ఈ వర్క్ షాప్ లో చివరిగా ప్రశంశా పత్రములను ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ మూర్తి, డాక్టర్ ఏ ఎస్. కిరీటి నోడల్ ఆఫీసర్, చిన్న పిల్లల విభాగం, డాక్టర్ మధుసూదన్, డా. రేఖా, కార్యసాలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంశా పత్రములను అందించారు. ఇందులో ఎం ఆర్ యు సిబ్బంది ధనమ్మ, లోకనాథ్, ల్యాబ్ టెక్నీషియన్స్, చాణుక్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వరమోహన్ సేవలు నిరుపమానం..



**విజయవాడ, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఆంధ్రభూమి దినపత్రికలో సుదీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసిన పరుచూరి వారి మోహన్ కుమార్ ( బాబీ ) సమాజానికి చేసిన సేవలు నిరుపమానమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం ఉదయం అజిత్ సింగ్ నగర్ లోని అంబేద్కర్ గ్రంథాలయంలో జరిగిన వరమోహన్ కుమార్ 44వ జయంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు యలవర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో జర్నలిస్టులది కీలక పాత్ర అని, అంకితభావంతో పనిచేసే జర్నలిస్టులకు ప్రజాధరణ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోను, ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు తెలియపరచడంలో మీడియా కీలకంగా, మీడియాలో జర్నలిస్ట్ పనిచేసే వారు మరింత కీలకమన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంత జర్నలిస్టులు ఒక సంఘం ఏర్పడితే తదుపరి వారు నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఇస్తానని తెలిపారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు షేక్ మౌలాలి మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచేది జర్నలిస్టులేనని, వారి సేవలను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు దారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల మధ్య ఐక్యత ఎంతో అవసరమని, ఈ ప్రాంత జర్నలిస్టులు అందరూ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ లో చేరితే ఆ యూనియన్ కు అనుబంధంగా ఈ ప్రాంతానికి ప్రత్యేక విభాగం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుని జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుగా వరమోహన్ ఈ ప్రాంత సమస్యల పరిష్కారం లో చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వరమోహన్ ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ భూక్యా రమేష్, కుప్పం బాలాజీ, సీనియర్ జర్నలిస్టులు పి శిఖామణి, ఎంహెచ్ చక్రవర్తి, బెజవాడ న్యూస్ బి టీవీ సీఈఓ కేశవరపు వెంకటేశ్వరరావు, కామళ్ళ శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, రత్న కిషోర్, రాఘవ, సురేష్, సాయి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగత ఖాతాలకు నిధులు మళ్లించారంటూ వచ్చిన పిర్యాదుపై డి ఎల్ పి వొ ఎంక్వయిరీ

**● ఫిర్యాదు దారుడు,ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి నుంచి స్టేట్మెంట్ తీసుకున్న ప్రసాద్**



**మైలవరం,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** మైలవరం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ ఎం ఆర్ ల ద్వారా జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి అదనంగా నిధులు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తమ సొంత ఖాతాలోకి మళ్లించుకున్నారని ఆరోపిస్తూ గ్రామ పంచాయితీ 12 వార్డ్ సభ్యుడు ఎం. చిట్టిబాబు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో డిపివొ ఆదేశాల మేరకు ఫుల్ అడిషనల్ ఇంచార్జ్ డి ఎల్ పి వొ ఎం.డి.వి.ప్రసాద్ మండల ఈవొపిఆర్ అండ్ ఆర్ డి జయప్రకాశ్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం విచారణ చేపట్టారు. 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలలో గ్రామ పంచాయితీ పరిధిలో చేపట్టిన పనులకు చెలింపులను చూపిస్తూ అప్పటి ఈ వొ పి ఆర్ అండ్ ఆర్ డి పద్మావతి గ్రామ పంచాయతీ కి చెందిన సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 28,65,800 ఖర్చు చేసినట్లు తెలియజే శారు. సి ఎఫ్ ఎం ఎస్ ఐడి ద్వారా ఉప సర్పంచ్ ఖాతాకు రూ. 12,91,100 లు సర్పంచ్ కరెంట్ అకౌంట్ ఖాతా కు రూ. 15 లక్షలు జమ కాబడినవని అలాగే డేనియల్ వ్యక్తిగత సేవింగ్ ఖాతాలోకి రూ. 2,00, 900 లు, పంచాయతీ వర్కర్ చందర రావు వ్యక్తి గత ఖాతాకు మరో రూ. 3.84లక్షలు జమ కాబడినవని, గ్రామంలో జరగని పనులకు జరిగినట్లు చూపిస్తూ పంచాయతీకి చెందిన సొమ్ము ను పెద్ద మొత్తంలో వారి వారి వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారని చిట్టిబాబు ఉన్నతధికారులకు పిర్యాదు చేశాడనీ దీనిపై విచారణ అధికారిగా ఇక్కడ కు రావడం జరిగిందని డి ఎల్ పి వొ ఎం.డి.వి.ప్రసాద్ వెల్లడించారు. ఫిర్యాదుదారుడు మరియు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వ్యక్తిగతంగా విచారించడం జరిగిందని వారి నుంచి స్టేట్మెంట్ నమోదు చేశామన్నారు. విచారణ అనంతరం పూర్తి నివేదికను డిపివొ కి అందజేయనున్నట్లు డి ఎల్ పి వొ తెలిపారు. ఎవరైతే పనిచేశారో వారి బ్యాంక్ ఖాతా లకు మాత్రమే సొమ్ము జామచేయాలని, బయటి వ్యక్తుల ఖాతాకు జమ చేయకూడదని అలా జరిగితే దానికి పూర్తి భాధ్యత అప్పటి గ్రామ పంచాయితీ కార్యదర్శి వహించాల్సి ఉంటుందని డి ఎల్ పి వొ ప్రసాద్ వెల్లడించారు.

# రాజ్ కుమార్ యాదవ్ ను గెలిపించండి : వెంకట రామచంద్ర యాదవ్



**తిరుపతి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కోసం నిర్వహిస్తున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికలలో గంగా రాజ్ కుమార్ యాదవ్ ను ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలని టీటీడీ ఎంప్లాయిస్ మాజీ కార్యనిర్వహ కార్యదర్శి వెంకట రామచంద్ర యాదవ్ ఉద్యోగస్తులకు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడిలో గత 26 సంవత్సరాలుగా ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ ప్రస్తుతం నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘానికి గౌరవాధ్యక్షునిగా, టీటీడీలోని బీసీ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ నీతికి నిజాయితీకి మారుపేరైన మన రాజ్ కుమార్ యాదవ్ ఈనెల 28వ తేదీ జరగబోయే తిరుమల తిరుపతి దేవస్థానం ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో డైరెక్టర్ గా పోటీ చేస్తున్నారని అన్నారు. బ్యాంకును అభివృద్ధి పథంలో తీసుకుపోవడమే కాకుండా ఉద్యోగస్తులకు అండగా గంగా రాజ్ కుమార్ యాదవ్ ఉంటానని ఆయన తెలిపారు. ఉద్యోగస్తుల కోసం నిరంతరం అంకితభావంతో సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. అతని సీరియల్ నెంబర్ 10 గుర్తు బ్లాక్ బోర్డ్ పై ఓటు వేసి మనతోపాటు మన సహచర ఉద్యోగులకు సైతం తెలిపి రాజ్ కుమార్ యాదవ్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చాడు.

# 26 న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం -ఎండిఓ బి. భార్గవి



**ఆగిరిపల్లి, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఈనెల 26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోళ్ల అనూష ఆధ్వర్యంలో కార్యాలయం లోని సమావేశపు హాల్లో నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారిణి బాపతి భార్గవి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరగనున్న ఈ సమావేశానికి జరగనున్న ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచులు హాజరుకావాలని, మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తగు సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని, హాజరుకాని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

# దేవాంగ యూత్ ఔదార్యం వృద్ధులకు 20 వేలు ఆర్థిక సహాయం




**పెడన,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** దేవాంగ యూత్ సేవాసమితి కార్యక్రమాలలో భాగంగా ఈరోజు అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు వృద్ధులకు కలిపి 20,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. గూడూరు మండలం లోని కప్పలదొడ్డి గ్రామంలో నివాసం ఉంటున్న పుక్కెమ్ వీరయ్య గారి భార్య భ్రమరాంబ గత కాలంగా పక్షవాతానికి గురై అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. అలాగే పెడన పట్టణం లోని 21వ వార్డులో నివాసముంటున్న మేడక కోట మల్లయ్య గారి భార్య యాత్ర వతి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో దేవాంగ యూత్ సేవాసమితి వారు ఒక్కొక్కరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో కప్పల దొడ్డి గ్రామ మాజీ సర్పంచ్ కట్ట మునేశ్వరరావు, 21 వ వార్డు కౌన్సిలర్ పిచ్చిక సతీష్, దేవాంగ యూత్ సేవా సమితి సభ్యులు ఊటుకూరి సుధీర్, పుచ్చల సుబ్రమణ్యం,పింజల రవీంద్ర, బట్ట శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో 5వ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం..

**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఐదవ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.బి.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్/ కన్వీనర్ శ్రీమతి ఎల్. గౌరీ మణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, 8వ తరగతి పాసైన యువతి యువకులు అర్హులన్నారు. ఐటిఐ.ఏపి.జిఓవి.ఇన్ ఆన్లైన్ ద్వారా 26-10-2024 (11:59 పిఎం) వ తేదీలోపు దరఖాస్తు చేసుకొనవలెను, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ 27-10-2024 (3:00 పిఎం)వ తేదీలోపు చేయించుకోవలెను, 28-10-2024వ తేదీన గవర్నమెంట్ ఐటిఐ నందు మరియు 30-10-2024వ తేదీన ప్రైవేట్ ఐటిఐల నందు కౌన్సిలింగ్ జరుగును అని చెప్పారు. పూర్తి వివరాలకు 08674-295953, 8297574757 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# రోడ్డు ప్రమాద ప్రాంతాలను పరిశీలించిన ప్రజా సంకల్ప వేదిక




**గిద్దలూరు, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** గిద్దలూరు నియోజకవర్గం పరిధిలోని జాతీయ రహదారులలో కల్వర్టులు, కూడళ్ళ వద్ద జరుగుతున్న ప్రమాదాల ప్రదేశాలను మంగళవారం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి పరిశీలించారు. తరచూ ప్రమాదాలు జరిగే బేస్తవారిపేట - దిగువమెట్ట రహదారి ప్రాంతాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల మదిరె రంగ సాయి రెడ్డి నిరసన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, వాహనదారులు, ప్రజలు తప్పకుండా రోడ్డు నియమాలు పాటించాలని కోరారు.

# గుడివాడ నియోజకవర్గం లోని కాలువల అభివృద్ధికి రూ. 7.73 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అభివృద్ధి పనులపై.. ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే..
- ఐదేళ్లుగా కాలువల్లో పూడికతీత పనులు చేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు.. రైతులకు ప్రయోజనం చేకూరేలా.. కాలువలను అభివృద్ధి చేయాలి..



**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ మరియు డ్రైనేజీ కాలువల అభివృద్ధికి రూ.7.73 కోట్ల నిధులు మంజూరైనట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. ఇరిగేషన్.. డ్రైనేజీ కాలువల్లో చెయ్యనున్న అభివృద్ధి పనులపై అధికారులతో.. ఎమ్మెల్యే రాము తన స్వగృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.నెహ్రోలి, మోటూరు ఛానల్, భూమికోడు తదితర కాల్వలు.. డ్రైన్లలో జరగనున్న అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే రాముకు.. అధికారులు తెలియచేశారు. పూర్తి నాణ్యతతో కాలువల్లో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. కాలువల్లో ఇటీవల జరిగిన పనులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యపూరితంగా అభివృద్ధి పనులు చేస్తే సహించేది లేదని.. బాధ్యతతో వర్కులు జరిగేలా పర్యవేక్షించాలని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్లుగా కాలువల్లో కూడిక తీత పనులు చెయ్యకపోవడంతో, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు.రూ.6.03 కోట్లతో డ్రైనేజీలు, రూ.1.70 కోట్లతో ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులు జరుగనున్నాయని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.గ్రామాల్లోని చిన్న చిన్న కాలువల్లో సైతం పూడికతీతలు పనులు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.రైతులకు మరింత మేలు జరిగేలా కాలువలను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఇరిగేషన్ డి.ఈలు భరత్, శ్రీను, డ్రైనేజీ డి.ఈ గణపతి, ఏఈలు కుమార్, అనిల్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ ప్రజల సమస్యల పై పార్టీల కతీతంగా పోరాడతాను - హేమంత్ కుమార్ అల్లూరి..



**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** నియోజకవర్గానికి చెందిన హేమంత్ కుమార్ అల్లూరి గత సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి, ఇటివల ఆ పార్టీకి రాజీనామా చేయుట తెలిసిన విషయమే.. లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అను స్వచ్ఛంద సంస్థ నందు స్టేట్ లీగల్ వింగ్ కోఆర్డినేటర్ గా సేవలందించిన ఆయన.. ఇటీవల ఆ సంస్థకు కూడా రాజీనామా చేశారు. తదుపరి రాజకీయ ప్రయాణం ఏ పార్టీ నుండి కొనసాగిస్తారనే ప్రశ్నల వెల్లువకు హేమంత్ మీడియా ముఖంగా స్పందిస్తు జనసేనలో చేరాలని తన శ్రేయోభిలాషులందరూ కోరారన్నారు., రాజకీయ నాయకులు చాలా వరకు వారి రాజకీయ ప్రయోజనాల కోసం పలు పార్టీలు నుండి అధికార పార్టీలో చేరుతుంటారని, తాను ప్రస్తుతానికి ఆ దారి ఎంచుకోలేనని, ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో చేరు ఆసక్తి లేదని తెలిపారు. గుడివాడ ప్రజల సమస్యల పై పార్టీలకతీతంగా పోరాడతానని, ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు. గతంలో చాలా మంది ప్రజా ప్రతినిధులు న్యాయవాదులేనని, చట్ట రూపకల్పనలో వారు మరింత సహకారమందిచారని ఇందుకు భిన్నంగా ప్రస్తుతం ఆర్థిక సామర్థ్యం కలిగిన వారికి మాత్రమే సీట్లు కేటాయించి, వారినే ప్రజా ప్రతినిధులుగా చట్టసభలకు పంపే ప్రక్రియ కొనసాగుతున్నదని, ఇట్టి పరిస్థితిలు మారే రోజులొస్తాయని, అలాంటి రోజున తన లాంటి వారికి ప్రజా ప్రతినిధిగా ప్రజల కోసం పనిచేసే అవకాశం వస్తుందని నమ్ముతూ, ప్రజలకోసం నిరంతరం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఏఎన్నార్ కళాశాలలో యాక్సించర్ ప్రాంగణ ఎంపికలు





**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) కళాశాలలో ఎమ్మెల్యే వెనిగళ్ల రాము సహకారముతో యాక్సించర్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సుమారు 100 మంది బి.బి.ఎ., బి.కాం, ఎం.కాం., విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెనిగళ్ల రాము కి కళాశాల యాజమాన్యం, అధ్యాకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ. రాము మాట్లాడుతూ ఉద్యోగ కల్పనలో కళాశాల ఎప్పుడూ ముందుఉంటుందని కొనియాడారు. ఇవే కాకుండా నా తరపున విద్యార్థినీ, విద్యార్థులకు తొందరలో కెరీర్ గైడెన్స్ మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులను ప్రసంశములతో కొనియాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ లింగం రామకృష్ణ ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, కళాశాల కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, మాజీ ఎం.ఎల్.ఎ. రావి వెంకటేశ్వర రావు, మాజీ మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు బి. శ్రీకాంత్, యాక్సించర్ కంపెనీ ప్రతినిధులు మరియు వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, అధ్యాపకులు వి. నాగేంద్ర కుమార్, ఎ.దుర్గా భవాని మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఈనెల 27న కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సర్వ సభ్య సమావేశం.. :** అక్కినేని నాగేశ్వర రావు కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సర్వ సభ్య సమావేశం ది.27-10-2024 ఉదయం 10 గంటలకు కళాశాల ఆవరణలో జరుగును. ఈ సమావేశంలో సంఘ నూతన కార్య నిర్వాహక వర్గం ఎన్నిక జరుగును. కావున కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సభ్యులందరు హాజరు కావలెనని సంఘ అధ్యక్షులు అట్లూరి పరంధామ రావు, కార్యదర్శి డా. ఎన్. కృష్ణ మోహన్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

# సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్ ను అభివృద్ధి చేయాలి : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

- ఎమ్.ఎస్.ఎమ్.ఈ జిల్లా అధికారులతో సమావేశం
- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరు
- ఎన్టీఆర్ జిల్లా జాబ్ క్యాలెండర్ 2024-25 రిలీజ్



**విజయవాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ద్వారా ప్రజలకు అందించే స్కీమ్స్ పట్ల అవగాహన పెంచాలి. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదంతో సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్ ను అభివృద్ధి చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ఎన్టీఆర్ జిల్లా అధికారులతో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కూడా పాల్గొన్నారు. గురునానక్ కాలనీలోని విజయ-వాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి జాబ్ క్యాలెండర్ ను ఎంపి కేశినేని శివనాథ్ విడుదల చేశారు. అనంతరం అధికారులతో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లోని జగ్గయ్యపేట, తిరువూ-రు, నందిగామ, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అమలు జరుగుతున్న ఎమ్.ఎస్.ఎమ్.ఈ పథకాలపై, ముఖ్యంగా కేంద్ర పథకాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ఎంఎస్ఎంఈ స్కీమ్స్ పై అవగాహన పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అవగాహన సదస్సులో ఎంఎస్ఎంఈ స్కీమ్స్ తీసుకుని ఎంటర్ ప్రెన్యూర్స్ గా రాణిస్తున్న వారి సక్సెస్ స్టోరీస్ ప్రజలకు వివరించేలా చూడాలని సూచించారు. యూనిట్ ఎలా స్థాపించుకోవాలి. యూనిట్ లో తయారు చేసిన ప్రొడక్ట్స్ ను మార్కెటింగ్ ఎలా చేసుకోవాలి. ముఖ్యంగా బ్యాంక్ రుణం ఎలా తీసుకోవాలి...తిరిగి ఎలా చెల్లించాలనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెలలో విజయవాడ నియోజకవర్గంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అధికారులకి చెప్పారు.. అలాగే అధికారులు సెంట్రల్ స్కీమ్ ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరే పథకాలను ఎంపి కేశినేని శివనాథ్ కి వివరించారు. గ్రామీణ నిరుద్యోగ యువత (18-35 సంవత్సరాలు) కి మార్కెట్ ఆధారిత నైపుణ్య అభివృద్ధి ప్రోగ్రామ్‌లలో ఎంతమంది యువతకు శిక్షణ ఇచ్చారు..శిక్షణ పొందిన వారిలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు చూపించటం జరిగిందనే వివరాలు ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాకు తన వంతు సహకారం అందిస్తానని అధికారులకి ఎంపి కేశినేని శివనాథ్ చెప్పటం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ కె.వై.ఐ.సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రీప్, ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్ , ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఎన్.ఎస్.ఐ.సి కిరణ్ , జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ ఇండిస్ట్రియల్ సెంటర్ సాంబయ్య, ఎన్టీఆర్ జిల్లా ఎల్.డి.ఎమ్. ప్రియాంక, డిస్ట్రిక్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ విక్టర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఎ.పి.ఎస్.ఎస్.డి.సి, పి ఎ.డి.ఎస్.పి.వో .దుర్గా ప్రసాద్, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి డిపివో ఎ.మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులో సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న టి.యు.డబ్ల్యు.జే.

- శేరిలింగంపల్లి అసెంబ్లీ సమావేశానికి 120 మంది మీడియా ప్రతినిధుల హాజరు
- టీ.ఎస్.యు. డబ్ల్యూ.జె.నుంచి భారీగా టీయూడబ్ల్యూజే లోకి.. చేరిక










**శేరిలింగంపల్లి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు.చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైల్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్,ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యుజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజెదని అన్నారు.జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు.టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే,అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు. ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర,జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్,కోశాధికారి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్,సురేష్, ఖదీర్, రాజు,టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్,ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్,రాజేష్ గౌడ్,మల్లేష్ గౌడ్,అనిల్ కుమార్,రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్,సతీష్ కుమార్,కృష్ణ సాగర్,రాజు సాగర్,కృష్ణ,ప్రభాకర్ రెడ్డి,ఎం. రాజు,హేమంత్ రెడ్డి,రామస్వామి, సత్యం,ఆనంద్ గౌడ్,శర్పుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్,మహేష్,శివ కుమార్,ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహేష్ కుమార్,కృష్ణ,శైలజ,మల్లేష్,మూర్తి,దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

# నందివాడ ఎస్.ఐ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ అవగాహన సదస్సు..





**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** నందివాడ పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పోలీస్ అమరవీరుల సంస్మరణ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం నందివాడ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కె.శ్రీనివాస్ అధ్వర్యంలో వేములపల్లి నాగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రదర్శనం ఏర్పాటు చేసారు. విద్యార్థుల అవగాహన కొరకు పోలీస్ వ్యవస్థ కేసు దర్యాప్తు కొరకు ఉపయోగించే ఆయుధాలు మరియు రక్షణ పరికరాలు గురించి వివరించి ఆయుధాలతోపాటు వాటి యొక్క విడిభాగాలు మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, రాకెట్ లాంచర్, బాంబు డిస్పోజల్ పరికరాల గురించి వివరించడంతో పాటు పలురకాల రికార్డులను జిడి ఎంట్రీలను విద్యార్థులకు అవగాహన రీతిలో వారికి వివరించిన అనంతరం పోలీస్ అమరవీరుల సేవల గురించి వారి యొక్క ప్రాణత్యాగాల గుర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**సిఆర్పిఎఫ్ జవానుల త్యాగాలకు గుర్తుగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం.. :** భారత్ చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21వ తేదీన సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు చైనా ముష్కరులు ఆకస్మికంగా దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్పిఎఫ్ జవానులు చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి తమ ప్రాణాలను అర్పించారు. నాటి నుండి వారి త్యాగాలకు గుర్తుగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి అహర్నిశలు పాటుపడుతూ ఎంతోమంది పోలీస్ వారు అమరులవుతున్నారని దేశంకోసం ఉన్నత చదువులు చదువుకొని సేవ చేయాలనే దృక్పథంతో ఇప్పటినుంచే మత్తు పదార్థాలకు ఇతరేతర అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కె.శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత



**అమరావతి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** కడప జిల్లాలో పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో బలైన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. తక్షణమే ఆర్థిక సాయం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ ను ఆదేశించామని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 19న కడప జిల్లా గోపవరం మండలంలోని సెంచరీ ప్యానెల్ ఫ్యాక్టరీ ఎదు-రుగా ఉన్న అటవీప్రాంతంలో ఇంటర్ విద్యార్థినిపై విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో విద్యార్థిని మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేశామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడిపై విచారణ కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా...మృగాళ్లు భయపడేలా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో బాధిత విద్యార్థిని కుటుంబానికి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. రూ.5 లక్షల మేర ఎక్స్ గ్రేషియా ప్రకటించిందన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్ ను ఆదేశించామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

**CHANGE OF NAME & ADDRESS**

Sri Subrahmanyam Simhadri, S/o.Baktavatsala Vara Prasad Simhadri, Annadevarapeta, N.T.R. District is informed to Public My Name And Address was Changed to **SIMHADRI VENKATA SUBRAHMANYAM, C/o. BAKTHA VAKSHALA VARA PRASAD, D.No. 30-6-3, LIKKIPULLAIAH STREET, NEAR CURRENT OFFICE, DURGAAGRAHARAM,VIJAYAWADA, KRISHNA DISTRICT** instead of Sri Subrahmanyam Simhadri, S/o.Baktavatsala Vara Prasad Simhadri, Annadevarapeta , N.T.R. District as per Aadhar No. 315395611430. So, Please Consider.

**Simhadri VENKATA Subrahmanyam**
**Cell No. 7670962513.**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188